




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

బుధవారం 30-4-2025 పేజీలు: 11


## సమస్యల సత్వర పరిష్కారానికి

# పిటిషన్స్ కమిటీ





- సమస్యల సత్వర పరిష్కారానికి పిటిషన్స్ కమిటీ
- కమిటీ ఛైర్మన్ గా రఘురామకృష్ణంరాజు
- విశాఖలో జరిగిన తొలి సమావేశం
- ఎమ్మెల్యేకి ఫిర్యాదు ఇస్తే కమిటీలో చర్చ

**'పిటిషన్ కమిటీ' .... దీని గురించి పెద్దగా ఎవరికి తెలియదు. ఎన్నో అధికారాలు ఉన్న ఈ కమిటీ చాలా కాలంగా మరుగునపడి ఉంది. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు చొరవతో ఈ కమిటీ వెలుగు చూసింది.**

(విశాఖపట్నం, రీజినల్ బ్యూరో చీఫ్)

ఈ కమిటీకి ఉపసభాపతిగా రఘురామ కృష్ణంరాజు వ్యవహరిస్తున్నారు. కమిటీలో ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాసరావు, కొలతల రామకృష్ణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జగన్మోహన్ రావు నావు సభ్యులుగా వ్యవహరిస్తున్నారు. కమిటీ సమావేశానంతరం రఘురామకృష్ణంరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాజ్యాంగ వ్యవస్థలో ఇటువంటి కమిటీ ఉందని చాలామందికి తెలియదు. 1925లో పిటిషన్ కమిటీ ఏర్పాటు అయిందని చెప్పారు. పార్లమెంట్ వ్యవస్థలో ఈ కమిటీకి ఉన్నత స్థానం ఉందని, ఈ ఏడాది మే 22వ తేదీన కమిటీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తవుతాయని ఆయన చెప్పారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యమని కృష్ణంరాజు వివరించారు. దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు ఏ స్థాయిలోనూ పరిష్కారం కాకుంటే, ఆ సమస్యను బాధితులు వారి వారి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు ఫిర్యాదు రూపంలో అందజేస్తే, సదరు ఎమ్మెల్యే ఆ ఫిర్యాదును నేరుగా పిటిషన్ కమిటీకి అందజేస్తారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీని అడ్రస్ చేస్తూ ఫిర్యాదులు పంపించాలని రఘురామ పేర్కొన్నారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను ఆయా ఎమ్మెల్యేలు శాసనసభకు పంపిస్తారని, సమస్య తీవ్రతను బట్టి సంబంధిత (తరువాయి 2వ పేజీలో)

# నేడు చందనోత్సవం




**విశాఖపట్నం, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:** సింహాచలం శ్రీ వరహా నృసింహాస్వామి వారి చందనోత్సవానికి సర్వం సిద్ధమైంది. బుధవారం ఉదయం నాలుగు గంటల నుంచి స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు సాక్షత్కరించనుంది.. ఆలయ అనువంశ దర్మకర్తలుగా వ్యవహారిస్తున్న ఆలనాటి విజయనగరం రాజు వంశీయులు, ఆలయ వ్యవస్థాపక దర్మకర్త పూసపాటి ఆశోక్‌గజపతి రాజు కుటుంభ సభ్యులు తొలి దర్శనం చేసుకుంటారు. అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించనున్నారు. వాస్తవానకి ఏడాది పోడుగునా చందనంతో కప్పబడి ఉన్న స్వామివారు వైశాఖ శుద్ద తదియ పర్వదినాన ఒక్కరోజు మాత్రమే స్వామివారు నిజరూప దర్శనం ఇస్తారు. ఆ రోజున చందనోత్సవంగా జరుపుకోవడం అనవాయతీగా వస్తుంది. బుధవారం వైశాఖ శుద్ద తదియ నేపద్యంతో శ్రీ వరహానృసింహా స్వామి వారి నిజరూప దివ్యమంగళ రూపం భక్తులకు సాక్షత్కరించనుంది. స్వామివారి నిజరూప దర్శనం కన్నులారా విక్షించడానికి మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివస్తారు. సుమారు రెండు లక్షలకు పైగా భక్తులు చందనోత్సవానికి విచ్చేస్తారని అంచనా..

### భక్తుల తాకిడికి అనుగుణంగా ఏర్పాట్లు

భక్తుల తాకిడికి అనుగుణంగా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల తాకడికి అనుగుణంగా క్యూలైన్లు, పెండాల్స్ ఏర్పాట్లు చేసింది. అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, చిన్న పిల్లలకు బిస్కెట్లు పంపినీతో పాటు ఉచిత ప్రసాద వితరణను అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. చందనోత్సవాన్ని వైభవంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసి ముందుకు వెళుతున్నారు. ఇందుకు సంభందించి ఇప్పటికే పలుమార్లు సమన్వయ కమిటీ సమావేశాన్ని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో నిర్వహించి వారికి పలు బాద్యతలు అప్పగించారు. వివిధ దేవాయలాల్లో పనిచేసే వందలాది మంది ఉద్యోగులను డెప్యూటేషన్‌పై ఉత్సవానికి నియమించారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పెద్ద సంఖ్యలో పోలీస్ బందోభస్తు ఏర్పాట చేశారు. ఇప్పటికే హోం మంత్రి వంగలపూడి అనిత ఉత్సవాలపై సమీక్షించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఏర్పాట్లును పరిశీలించారు.

(తరువాయి 2వ పేజీలో)

# టాప్ నర్సులు.. మహా ఛీటర్లు..!




- స్టాఫ్ నర్సు ఉద్యోగాల కోసం ఫోర్జరీ సర్టిఫికెట్లు
- అడ్డదారులు తొక్కుతున్న నర్సింగ్ యువత
- తనిఖీల్లో బయటపడ్డ మెరిట్ మోసగాళ్లు



ఫోర్జరీ సర్టిఫికెట్లను తనిఖీ చేస్తున్న ఆర్డీ డాక్టర్ రాధారాణి, డీడీ శ్రీనివాస్

**విశాఖపట్నం, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ :**నర్సింగ్ ఉద్యోగాల కోసం యువత అడ్డదారులు తొక్కుతోంది. లేని మార్కులు ఉన్నట్టు ఫోర్జరీ చేసి నకిలీలను సృష్టిస్తున్నారు. ఈ బండారం ఎప్పటి నుంచో సాగుతున్న తాజా రిక్రూట్‌మెంట్‌లో టాప్‌లో ఉన్న స్టాఫ్ నర్సులే దొరికిపోయారు. దీంతో జోన్ 1లో ఈ నెలలో పూర్తి కావాల్సిన నియామకాల ప్రక్రియకు బ్రేక్ పడిరది. ఒక్కొక్క దరఖాస్తును (తరువాయి 2వ పేజీలో)

## వీఐపీల చందనోత్సవానికి

# అంతా రెడీ

### ఎంపీ, ఎమ్మెల్యేలకే అంతరాలయ దర్శనం



(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

దర్శనం కావాలంటే మీరు ఎమ్మెల్యే, ఎంపీ, ఐఏఎస్, ఐపీఎస్ లేదా జడ్జి అయ్యుండాలి. చందనోత్సవ దర్శనం ఏర్పాట్లపై రాష్ట్ర స్థాయిలో అధికారులు మల్ల

(తరువాయి 2వ పేజీలో)




(మొదటి పేజీ తరువాయి)

# పిటిషన్స్ కమిటీ

అధికారులను, ఫిర్యాదుదారులను పిలిపించి విచారిస్తామని చైర్మన్ రఘురామ తెలియజేశారు. ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులో పేరు, చిరునామా స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. తమకు అందిన ఫిర్యాదులు పరిశీలించి, తగు నిర్ణయం తీసుకున్న తర్వాత నివేదిక ఇస్తామని కృష్ణంరాజు వివరించారు. సమస్య తీవ్రమైనది అయితే దానిపై అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉంటుందని చెప్పారు. సమస్య అసెంబ్లీ వరకు వెళ్లాల్సివస్తే, ముందుగా అధికారుల నుంచి ప్రాథమిక నివేదికను కోరుతామని ఆయన తెలియజేశారు అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే ఈ అంశాన్ని అసెంబ్లీలో చర్చిస్తామని తెలిపారు. భూ ఆక్రమణలు ప్రభుత్వ ఆస్తుల అన్యాక్రాంతం పిడిఆర్ల మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదుకు స్వీకరిస్తామని రఘురామ పేర్కొన్నారు ఇది ఇలా ఉండగా విశాఖలో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం పై సిట్టి ఏర్పాటు చేశారని, దాని నివేదిక మతం ఇప్పటివరకు బహిర్గతం కాలేదని విలేకరులు అడిగిన ప్రశ్నపై రఘురామ స్పందిస్తూ తెప్పించుకుంటామని, దీనిపై శాసనసభలో చర్చిస్తామని, ఇప్పటికే వచ్చిన ఫిర్యాదులపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని అసెంబ్లీని ప్రశ్నిస్తామని రఘు రామ వెల్లడించారు. పరిష్కారం కాని సమస్యలను, ఎందుకు పరిష్కరించలేకపోయారో వివరణ కూడా కోరుతామని చెప్పారు సిట్ పై నమ్మకం కలిగించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఫిర్యాదుల కమిటీకి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నుంచి తొలి ఫిర్యాదు అందిందని ఆయన తెలియజేశారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ శేషన్ వచ్చేవరకు ఎలక్షన్ కమిషన్ గురించి సామాన్యులకు తెలియదని, అలాగే ఈ పిటిషన్ కమిటీ గురించి కూడా ఎవరికీ తెలియదని, అందుకే తొలి కమిటీ సమావేశాన్ని విశాఖలోని ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడం ఉన్నామని ఆయన వివరించారు. రఘురామకృష్ణంరాజు సర్వతో ఈ కమిటీ చాలా కాలం తర్వాత వెలుగు చూసిందని ఆయన అన్నారు.

# నేడు చందనోత్సవం

## ముగిసిన దర్శన టిక్కెట్లు విక్రయాలు

చందనోత్సవ టిక్కెట్ల విక్రయాల ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. బుధవారం చందనోత్సవం రోజున ఎటువంటి టిక్కెట్ల విక్రయాలు దేవస్థానం వద్ద జరగవని ఇప్పటికే దేవస్థానం ప్రకటించింది. ధర్మదర్శనం(ఉచిత క్యూలైన్ ద్వారా దర్శనం) బుధవారం అందుబాటులో ఉంటుంది. ఉత్సవాలకు సంభందించి వేయి, మూడు వందల రూపాయల దర్శన టిక్కెట్లు దేవస్థానంతో పాటు భక్తుల సౌకర్యర్థం వివిధ బ్యాంకుల ద్వారా టిక్కెట్లు విక్రయించారు. ఈనెల 24వ తేదీన ప్రారంభమైన టికెట్ల విక్రయాల ప్రక్రియను మంగళవారంతో ముగించారు. సింహాచలం దేవస్థానం కొండపైన పాత పీఆర్ఓ కార్యాలయంతో పాటు, విశాఖ నగరంలోని పలు ప్రాంతాల్లో ని బ్యాంకుల్లో టికెట్లు విక్రయాలు జరిపారు. సింహాచలం యూనియన్ బ్యాంకు, స్టేట్ బ్యాంక్‌లల్లో అక్కయ్యపాలెం, కేజీహెచ్, మహారాణిపేట యూనియన్ బ్యాంక్ బ్యాంచ్‌ల్లో.., బిర్లా జంక్షన్, సాలిగ్రామపురం స్టేట్ బ్యాంకుల ద్వారా వేయి రూపాయలు, మూడు వందల రూపాయల టిక్కెట్లు విక్రయాలు పూర్తి చేశారు. అయితే వేయి రూపాయలు టిక్కెట్లు గత రెండు రోజులుగా బ్యాంకుల్లో అయిపోయాయని చెపుతుండటం పలు విమర్శలకు తావిస్తుంది. కేవలం మూడు వందల రూపాయల టిక్కెట్లు మాత్రం ఉన్నాయిని మంగళవారం వరకు వాటినే బ్యాంకుల్లో విక్రయించారు. వేయి రూపాయల టిక్కెట్లు విక్రయాలపై పలు అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

## వీవీఐపీ టిక్కెట్ల విక్రయాల్లో గందరగోళం

వీవీఐపీలకు 1500 టిక్కెట్లను దేవస్థానం మంజూరు చేసింది. అది కూడా కేవలం 2,500 టిక్కెట్లు మాత్రమే విక్రయిస్తున్నట్టు దేవస్థానం ప్రకటించింది. అయితే వీవీఐపీ దర్శనం గర్భాలయంలోకి అనుమతి ఉండటంలో ఈ టిక్కెట్లకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పలువురు వీవీఐపీలు టికెట్ల కోసం ఇప్పటికే బారీగా దేవస్థానానికి ధరఖాస్తులు చేసుకోవడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. టిక్కెట్లు తక్కువ, లేఖలు ఎక్కువ కావడంతో వీవీఐపీ టిక్కెట్లు సర్దుబాటు అధికారులకు తలకు మించిన బారంగా మారింది.

## కొండపైకి వాహనాలకు అనుమతిలేదు

చందనోత్సవం నేపథ్యంలో భక్తుల సొంతవాహనాలను కొండపైకి అనుమతించబోమని దేవస్థాన వర్గాలు తెలిపాయి. భక్తులు వారి వాహనాలను కొండ క్రిందన దేవస్థానం కేటాయించిన ప్రదేశాల్లో వారి వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. కొండపైకి వచ్చే భక్తులు కొండ క్రింద, దేవస్థానం ఏర్పాటు చేసిన ఉచిత బస్సులు వాహనాల్లో రావల్సి ఉంటుంది. దేవస్థానం భక్తులకు కల్పించే ఉచిత రవాణా సౌకర్యంలో బాగంగా 45 ఆర్టీసీ బస్సులు, 40 మినీ బస్సులు, 15 ఇన్నోవాలను ఏర్పాటు చేసింది. ఆయా వాహనాల్లో ఉచితంగా భక్తులు కొండపైకి వచ్చి దర్శనం చేసుకుని మళ్ళీ తిరిగి ఉచితంగా కొండ క్రిందకు ఆయా వాహనాల్లో వెళ్ళల్సి ఉంటుంది. ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ వర్గాలు కోరాయి.

## ఈ ఏడాదైనా సామాన్య భక్తులకు దర్శనబాగ్యం కలిగేనా?

సింహాచలం చందనోత్సవంలో గతంలో జరిగిన తప్పిదాలు పున:రావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని దేవస్తాన ఈవో చెపుతున్నప్పటికీ భక్తులకు గత చేదు అనుభవాలు ఇప్పటికీ గుర్తువస్తునే ఉన్నాయి. గతంలో జరిగిన పలు చందనోత్సవాల్లో సామాన్య భక్తులను గాలికి వదిలేసి ఆలయ అధికారులు వీవీఐపీ దర్శనాలకు ప్రాదాన్యత ఇచ్చారు. అనర్హులకు వీవీఐపీ దర్శనాలు కల్పించారు.. బంధు, మిత్రులకు వీవీఐపీ దర్శనాలు చేయించి వారి సేవలో ఆలనాటి అధికారులు తరించారు. దీంతో సామన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్నారు. అడ్డదారి దర్శనాలను అటు అధికారులు, ఇటు పోలీస్ యంత్రాంగం పోటా పోటీగా తెరతీయడంతో క్యూలైన్లు కదలక గంటల కొద్ది సామన్య భక్తులు క్యూలైన్లులో ఉండిపోయారు. పలువురు భక్తులు నీరసించి సోమ్మసిల్లిపోయారు. చిన్నపిల్లలు లైన్లులో ఇరుక్కోనిముందుకు వెల్లలేక, వెనక్కు రాలేక నలిగిపోయారు.. ఈ ఘటనలతో సామాన్య భక్తులకు ఆగ్రహజ్వోలలు అలుముకున్నాయి. ఆలయ అధికారులకు వ్యతిరేకంగా భక్తులు నినాదాలు చేసి ఆందోళనకు దిగిన ఘటనలు ఉన్నాయి. చివరికి స్వామివారిన దర్శించుకోకుండా ఎంతో మంది భక్తులు వెనక్కు వెళ్లిపోయారు. మరోవైపు టిక్కెట్లు రీ సైక్లింగ్ అయ్యేయన్న ఆరోపణలను గతంలో అధికారులు మూటగట్టుకున్నారు. గతంతో జరిగిన ఇబ్బందులు నేపధ్యంలో ఈ ఏడాది అయినా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటారా..? లేదా అనే అనుమానాలు సామాన్య భక్తుల్లో వెంటాడుతూనే ఉన్నాయి.

(కె.సంతోష్ కుమార్)

# వీఐపీల చందనోత్సవానికి అంతా రెడీ

గుల్లాలు పడి చేసిన నిర్ణయం ఇది. సామాన్య భక్తులను పక్కన పెట్టి వీఐపీ సేవలోనే తరించడానికి తగ్గా ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఎమ్మెల్యే, ఎంపీ, ఐఏఎస్, ఐపీఎస్, జడ్జిలు తమతో పాటు మరో ఆరుగురిని దర్శనానికి తీసుకువెళ్లొచ్చు. ఇది కూడా గంటన్నరలో అంటే తెల్లవారు ఝూమున 3.30 నుంచి 5 గంటల వరకూనంట. ఇది ఎలా సాధ్యమో అధికారులే చెప్పాలి. ఒక ఎమ్మెల్యే తన ఆరుగురి సభ్యులతో అంతరాలయ దర్శనం చేసుకోవాలంటే కనీసం మూడు నిమిషాలైనా పడుతుంది. అలా ఎంత మంది ఎమ్మెల్యేలు, ఎంతమంది ఎంపీలు, ఐఏఎస్లు, ఐపీఎస్ లు జడ్జిలు వుంటారు. వీరి దర్శనానికి ఎంత సమయం పడుతుందో చదువు లేని వాళ్ళు కూడా ఇట్టే చెప్పగలరు. అలాంటిది గంటన్నరలో వీరి దర్శనం అయిపోతుందని కాకి లెక్కలు వేసి ఎంతో బాగా ఏర్పాట్లు చేసేశామంటూ అధికారులు సంబర పడిపోతున్నారు. కేవలం వీఐపీల కోసమే ఈ సంబరం అయితే మరి భక్తుల మాట ఏమిటి?

# టాప్ నర్సులు.. మహా ఛీటర్లు..!

పరిశీలిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు కళ్లు బైర్లు కమ్మే నిజాలు బయటపడుతున్నాయి. దీంతో మరింత జాగ్రత్తగా దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే మెరిట్ జాబితాను ప్రకటించారు. ఈ జాబితా ప్రకారమే నియామకాలు చేస్తే ఫోర్జరీ చేసిన ఛీటర్లకే మొదటి ప్రాధాన్యతలో మంచి పోస్టింగ్‌లు లభించే అవకాశం ఉండేది. కానీ వైద్య ఆరోగ్య శాఖ ప్రాంతీయ సంచాలకురాలు డాక్టర్ రాధారాణి, ఉప సంచాలకులు శ్రీనివాస కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందం ఫోర్జరీ చేసిన సర్టిఫికెట్లు సమర్పించిన అభ్యర్థులపై చర్యలు చేపట్టేందుకు సమాయత్తమవుతున్నారు. విశాఖ కేంద్రంగా ఉన్న జోన్ 1 వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఉమ్మడి మూడు జిల్లాలకు సంబంధించిన స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీ కోసం జనవరిలో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. 106 పోస్టుల కోసం దరఖాస్తులు కోరితే దాదాపు 8300 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే తాజాగా కొత్తగా వచ్చిన పోస్టులతో కలిపి 370 పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో టాప్ నర్సుల జాబితాను పరిశీలిస్తుండగా టాప్‌లో ఉన్న కొందరికి గతంలో ఎందుకు ఉద్యోగాలు రాలేదన్న అనుమానంతో ఆయా సర్టిఫికెట్లను ఒకటికి రెండు సార్లు పరిశీలించారు. ఆయా అభ్యర్థులు పాస్ అయిన నాటి నుంచీ రెండు మూడు సార్లు నియామకాలు జరిగినా టాప్‌లో ఉన్న వారికి ఎందుకు ఉద్యోగాలు రాలేదన్న కారణంతో మరింత లోతుగా పరిశీలిస్తే అసలు గుట్టు బయటపడిరది. గతంలో దరఖాస్తు చేసిన మార్కులకు...ఇప్పుడు మార్కులకు భారీ తేడా కనిపించింది. దీంతో అసలు రంగు బయట పడడంతో ఆయా అభ్యర్థులకు ఫోన్ చేసి ఒరిజినల్ సర్టిఫికెట్లు పట్టుకుని ఆఫీస్‌కు రావాలని కోరితే వాళ్లెవరూ రెస్పాండ్ కాలేదు. దీంతో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అనే దానిపై డ్కెరెక్టర్ ఆఫ్ హెల్త్ కు లేఖ రాసినట్టు విశాఖ ఆర్డీ డాక్టర్ రాధారాణి మేజర్‌న్యూస్ ప్రతినిధికి చెప్పారు. అలాగే మార్కులు పెరుగుదలపై ఎన్‌టీఆర్ యూనివర్శిటీ అధికారులకు, కోవిడ్ సర్టిఫికెట్లు నకిలీవని గుర్తించినట్టు స్పష్టం చేశారు. కోవిడ్ 14 మంది, ఫోర్జరీ మార్కులు 15 మంది చేసినట్టు ప్రాథమికంగా గుర్తించినట్టు వివరించారు.

## విశాఖ పోర్టులో ఘనంగా

# అంబేద్కర్ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:** పోర్ట్ చైర్ పర్సన్ డా. ఎం. అంగముత్తు పోర్ట్ పరిపాలనా భవనంలోని సాంబమూర్తి ఆడిటోరియంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన భారత రాజ్యాంగం ప్రతి పౌరునికీ మార్గదర్శకంగా నిలుస్తోందని, ఆయన సేవలు దేశానికి చారిత్రాత్మకంగా గుర్తించదగ్గవని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గేశ్ కుమార్ దూబే, ఐఆర్‌ఎటీఎస్, డెప్యూటీ చైర్ పర్సన్ , పి.ఎస్.ఎల్. స్వామి, ఐఓఎఫ్ఎస్, ప్రధాన విజిలెన్స్ అధికారి, విభాగాధిపతులు, సీనియర్ అధికారులు, ఉద్యోగులు పాల్గొని నివాళులు అర్పించారు. ఇటీవల జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు చైర్ పర్సన్ ప్రశంసా పత్రాలు అందజేశారు. విశాఖపట్నం పోర్ట్ ఎస్సీ/ఎస్టీ అధికారుల సంఘం అధ్యక్షుడు జి. ఉమామహేశ్వరరావు, కార్యదర్శి ఎం. దేవీశ్వరరావు మరియు ఎస్సీ/ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఓ. రామలింగం, కార్యదర్శి జి. శివరామకృష్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సమాచారాన్ని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ కార్యదర్శి టి. వేణుగోపాల్ తెలిపారు.



కూటమి తరుపున విశాఖ మేయర్‌గా ఎన్నికైన ఉత్తరాంధ్ర జిల్లాల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పీలా శ్రీనివాసరావును విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సమక్షంలో ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకర రమణమూర్తి. ఈ సందర్భంగా మేయర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి.. ఘనంగా సత్కరించారు. విశాఖ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని మేయర్‌ను రమణమూర్తి కోరారు.

## 3 కేజీబీవీ పాఠశాలలకు
# 18 అదనపు గదుల నిర్మాణానికి నిధులు
### చోడవరం ఎమ్మెల్యే కె ఎస్. ఎన్ రాజు

రావికమతం ఏప్రిల్ 29 మేజర్ న్యూస్: చోడవరం నియోజకవర్గంలో మూడు కేజీబీవీ పాఠశాలలో 18 అదనపు తరగతి భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. గర్జికం కేజీబీవీ పాఠశాలలో నిర్మించనున్న ఆరు తరగతి గదుల కు మంగళవారం ఆయన భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రోలుగుంట, గర్జికం, వడ్డాది కేజీబీవీలు 2018 లో జూనియర్ కాలేజీ స్థాయి పెరిగినప్పటికీ వసతి సమస్య ఎదుర్కొంటున్నామని అయా పాఠశాలల సిబ్బంది తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ మేరకు సమగ్ర శిక్ష అభియాన్ శాఖ సిబ్బందితో మాట్లాడి ఒక్కొక్క పాఠశాలలో 6 అదనపు తరగతి గదులు నిర్మాణానికి ఒక కోటి 60 లక్షల రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేయించానని చెప్పారు . ఈ గదులు నిర్మాణం వీలైనంత త్వరలో పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారావుకు సూచించారు. ఈ సందర్భంగా మరుపాక మోడల్ స్కూల్ లో హాస్టల్ నిర్మాణం చేపట్టాలని జెర్రిపోతుల రాంబాబు తదితరులు ఎమ్మెల్యేని కోరారు. మరుపాక ఉపాధి హామీ వేతనదారుల కూలి సొమ్ము పక్క దారి పట్టించిన అవకతవకలపై విచారణ చేయించాలని ఎంపిటిసి సూర్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో మండల



పార్టీ అధ్యక్షులు రాజన కొండనాయుడు., గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ, రావికమతం సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, రావికమతం సూపర్ సర్పంచ్ గెంజి మోదీనాయుడు,బంటు శ్రీనివాసరావు, గల్లా నాని బాబు, మేడివాడ తెలుగుదేశం పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు గొర్ల సాంబశివ, కోట గోవిందరావు, కేజీబీవీ స్పెషలాఫీసర్ భాను తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బోస్ ఆర్థిక సహాయం



ఆనందపురం ఏప్రిల్29 మేజర్ న్యూస్ : మండలంలోగొట్టిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చింతాడ రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం భీమా 5 లక్షలు రూపాయలు చెక్ తో పాటు ప్రజాసేవకుడు, శ్రీ మహాలక్ష్మి అసోసియేషన్ అధ్యక్షులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోసు తన సొంత నిధులు 50 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతుడు కుటుంబానికి అందజేశారు . ఈ సందర్భంగా తెలియజేసిన పార్టీ యువ నాయకుడు సుంకర శివ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు నిరుపేదలు కష్టాల్లో ఉన్నారన్న విషయం తెలిసిన వెంటనే బోస్ బాబు ఆర్థిక సాయం అందజేస్తారన్నారు ఇటీవల కాలంలో అనేకమందికి అనేక నిరుపేద కుటుంబాలకు, విద్యార్థులకు, గుడి నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేసి బోస్ బాబు సేవా భవాని చాటుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో గొట్టిపల్లి మాజీ సర్పంచ్ కోరాడ నాయుడుబాబు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సుంకరి శివ, తాడివాడ శివ కృష్ణ, కోరాడ తమ్ము నాయుడు,కోరాడ శంకర్,బర్ల రామునాయుడు, కొలగాని రమణ, కోరాడ శ్రీను, సారిపల్లి అప్పలరాజు, జనసేన నాయకుడు జానా కృష్ణ, దొంతల శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

# విజయ ఆసుపత్రి లో ఆరుద్యైన చికిత్స

పాలకొండ, మేజర్ న్యూస్ పాలకొండ పట్టణంలోని శ్రీ విజయ మల్టీ స్పెషాల్టి ఆసుపత్రి లో ఆరుద్యైన చికిత్స చేసి రికార్డు సృష్టించారు . ప్రీటర్మ్ బేబీ విజయ ఆసుపత్రి వైద్యులు సంపత్‌కుమార్, వైద్య సిబ్బంది కలిసి 24 కలిసి శ్రమించి ప్రీటర్మ్ బేబీకి జన్మనిచ్చి రికార్డు సృష్టించారు. కొత్తూరు గ్రామానికి చెందిన గర్భిణీ త్రివేణికి నెలలు నిండకుండానే పురిటినొప్పులు వచ్చాయి.. దీంతో వాళ్లు విజయ ఆసుపత్రికి తీసుకొచ్చారు. సాధారణంగా ఇటువంటి సమయంలో చాలా ప్రమాదకరమైన పరిస్థితులు ఉంటాయి. సహనం, సమన్వయంతో అధునాత వైద్యంతో వైద్యులు సంపత్ కుమార్ పర్యవేక్షణలో తల్లి,బిడ్డ ఇద్దరికీ పునర్జన్మచ్చారు. దీంతో విజయ ఆసుపత్రి వైద్యులను, వైద్య సిబ్బందిని స్థానికులు అభినందిస్తున్నారు. సామాన్యులకు కార్పొరేట్ తరహా వైద్యం అందించటం విజయం ఆసుపత్రి ఈ ప్రాంతానికి ఆరోగ్య ప్రధాయిని కొనియాడుతున్నారు. ఈ



సందర్భంగా వైద్యులు సంపత్ కుమార్ మాట్లాడుతూ యాజమాన్యం, వైద్య సిబ్బంది సహకారం ద్వారానే.. ఇటువంటి ఆరుద్యైన, అద్భుతమైన విజయం తన భాగస్వామ్యంతో జరగటం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయ ఆసుపత్రి డైరెక్టర్ దూబ పద్మావతి మాట్లాడుతూ ఆరుద్యైన రికార్డు సృష్టించిన వైద్యులు సంతప్ కుమార్‌తోపాటు, వైద్య సిబ్బందిని అభినందించారు. విజయ ఆసుపత్రి ద్వారా పేదలకు మెరుగైన వైద్య అందించటం తమ లక్ష్యమన్నారు.

## పెన్సిల్ ముల్లు పై అప్పన్న నిజరూపం..



నరసన్నపేట ఏప్రిల్ 29 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణం సంతపేట కు చెందిన ప్రముఖ స్వర్ణకారుడు వి ఎస్ ఎన్ ఎన్ ఆచారి సింహాచలం శ్రీ వరాహ నరసింహస్వామి నిజ రూప చిత్రాన్ని పెన్సిల్ ముళ్ళపై చెక్కి తన ప్రతిభను ప్రదర్శిం చారు. మూడు గంటలపాటు శ్రమించి ఈ చిత్రం చెక్కడం జరిగిందని ఆయన తెలియ జేశారు. చందనోత్సవాల సంద ర్భంగా స్వామివారి నిజరూప దర్శనాన్ని భక్తులకు అందిం చాలనే దృక్పథంతో ఈ చిత్రాన్ని పెన్సిల్ ముల్లు పై చెక్కడం జరిగిందని ఆయన అన్నారు. గతంలో అనేక ప్రతిమలు గ్రాఫైట్ ముళ్లపై, బియ్యం గింజలపై చెక్కడం జరిగిందని ఆయన అన్నారు.

## మే 1న గ్రామ రెవెన్యూ అధికారుల సమావేశం...



నరసన్నపేట ఏప్రిల్ 29 మేజర్ న్యూస్: శ్రీకాకుళం జిల్లా గ్రామ రెవెన్యూ అది ,కారుల సర్వసభ్య సమా వేశం మే 1వ తేదీ మధ్యాహ్నం రెండు గం టలకు టెక్కలిలోని మదర్ థెరీ సా హై స్కూల్ జూని యర్ కాలేజీ, ఇందిరమ్మ జం క్షన్, వద్ద నిర్వహించబ డుతుం దని, పలాస, టెక్కలి డివిజన్ లో గల అందరూ గ్రామ రెవె న్యూ అధికారులు తప్పక హాజరు కావలసింది ఉంటుం దని జిల్లా గ్రామ రెవెన్యూ అది ,కారుల సంఘం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. మే 1వ తేదీ మధ్యాహ్నం పలాస డివిజన్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఎన్నికల నిర్వహిం చబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు, జిల్లా అధ్యక్షులు వి. రమేష్ కుమార్ హాజరు అవుతారు. అందరూ గ్రామ రెవెన్యూ అధికారులు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం.



పాయకరావుపేట ఏప్రిల్ 29 మేజర్ న్యూస్.

పాయకరావుపేట శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి వామల లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరంలో మంగళవారం 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తక పఠనం,స్పోకెన్ ఇంగ్లీష్,మ్యాథ్స్, యోగ నేర్పించారు.అలాగే విద్యార్థులకు టేబుల్స్ బుక్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ఎస్ సీతారామయ్య,ఏపూరి శ్రీనివాసరాజు,తాళరావు విద్యార్థులు పాల్గొన్నారు.ల

## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్
### నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



పార్వతీపురం, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ :

పార్వతీపురం ప్రజలు విన్నవించే ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ను నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో ప్రజలు ఎమ్మెల్యేకు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గంలో గల సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలం, పట్టణానికి సంబంధించిన పలువురు ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, కాలువలు పలు సమస్యలపై వినతలు అందించారు. తక్షణ పరిష్కారానికి ఈ వినతులను పరిశీలించి సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు. అలాగే పార్వతీపురం పట్నంలోని పలు సమస్యలపై అందిన వినతులను పరిశీలించి వెంటనే ఆ సమస్య వద్దకు వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన సూచించారు.

## త్రాగు నీరు కొరత లేకుండా చుడండి



సీతంపేట ఏప్రిల్ 29మేజర్ న్యూస్

సీతంపేట గ్రామ సచివాలయంలో మంగళవారం మండల స్థాయి ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది.సదరు సమావేశంలో గౌరవ డి ఎల్ డి వో మరియు మండల ప్రత్యేక అధికారి యు గోపాలకృష్ణ మరియు గౌరవ ఎంపీడీవో తాడంగి క్రిష్ణ అందరూ మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులతో మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం జరిపారు పంచాయతీల్లో త్రాగునీరు పారిశుధ్యం అన్ని పథకాలు యొక్క సర్వేలు మరియు పీఎం జన్మన్ హౌసింగ్ స్కీమ్స్ పై సమావేశం లో సమీక్షించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తో పలువురు కార్యదర్సులు పాల్గొన్నారు

## వేసవి విజ్ఞాన తరగతులతో విద్యార్థుల మేధస్సు అభివృద్ధి



**బాడంగి, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:** బాడంగి గ్రంథాలయంలో ఈ నెల 28 నుంచి జూన్ 6 వరకు నిర్వహించబడుతున్న వేసవి విజ్ఞాన తరగతులు విద్యార్థుల మేధస్సును అభివృద్ధి చేయడం లక్ష్యంగా కొనసాగుతున్నాయి. మొత్తం 40 రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణా శిబిరంలో విద్యార్థులు విభిన్నమైన అంశాల్లో నేర్చుకుంటున్నారు. తరగతుల రెండవ రోజు కార్యక్రమం మంగళవారం గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ మరియు పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రవి బాబు ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించబడింది ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు, పాటలు, నీతి కథలు, కథల విన్నపాలు వంటి సాంస్కృతిక, మానవీయ అంశాలు పరిచయం చేయడం జరిగింది. ఉపాధ్యాయురాలు లక్ష్మీ పార్వతి బాడంగి గ్రంథాలయంలో మ్యాథ్స్ ట్రిక్స్ మరియు టిప్స్ బోధించగా, వై. రవి బాబు స్పోకెన్ ఇంగ్లీష్ పై శిక్షణ ఇచ్చారు. అలాగే, షేక్ రహీమ్ పిల్లలకు రైమ్స్ మరియు సాంగ్స్ నేర్పించారు ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, "వేసవి విజ్ఞాన తరగతులు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి," అని కోరారు.

## మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**రామభద్రపురం, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:** లేబర్ కోడ్ చట్టాలతో కార్మికులకు తీవ్ర నష్టమని మండల నాయకులు బి. శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆరిక తోట సెక్టార్ దగ్గర ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్నికుల హక్కులు పై దాడీ చేస్తుంది అని విమర్శించారు. ఈసందర్భంగా ఆ కార్మికుల పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మార్చివేసి 4 లేబర్ కోడ్ చట్టాలను అమలు చేయడం దుర్మార్గమన్నారు. లేబర్ కోడ్ చట్టలతో కనీస వేతనాలు, సమ్మె హక్క కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని, పాత చట్టాలను అమలు చేయాలని కోరుతూ మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు సత్యవతి, పీ.కలావతి, పి. శాంతి, జీ.రమణి గొర్లె అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:** పట్టణంలోని మిమ్స్ సమీపంలో పాత రైల్వే గేటు వద్ద గుర్తు తెలియని రైలు ఢీకొని, గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. సదరు వ్యక్తి మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఇక్కడి ట్రాక్ దాటుతుండగా విజయనగరం వైపు వెళ్తున్న రైలు ఢీకొట్టింది. దీంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో తల, మొండెం వేరయ్యాయి. సంఘటన చూసిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు.

## వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**తెర్లాం ఏప్రిల్ 29 మేజర్ న్యూస్:** ఈనెల 28 నుంచి జూన్ 6 వరకు జరుగు వేసవి విజ్ఞాన తరగతులను విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని తెర్లాం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యా యులు ఆర్ఆర్ రమేష్ సూచిం చారు మంగళవారం స్థానిక గ్రంథాలయంలో జరుగు వేసవి విజ్ఞాన తరగతులకు ముఖ్య అతి థిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెల వుల్లో విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేయాలన్నారు. తద్వారా విజ్ఞానంతో పాటు ఉన్నత చదువులకు ఉపయోగపడుతుందని ఆయన సూచించారు. కాగా దేశ నాయకులు చరిత్ర కారుల వీరులు యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు సవివరంగా అందించారు అలాగే గ్రంథాల అధికారి సిహెచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు గ్రంథాలయములో వివిధ రకాల పోటీలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు అం దుకు విద్యార్థులు చక్కని అవ కాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠకులు విద్యార్థులు నిరుద్యోగ యువత తదితరులు పాల్గొన్నారు.

## నేడు నెల్లిమర్ల ఎంఈవో ఉద్యోగ విరమణ



**నెల్లిమర్ల, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండల విద్యాశా ఖాధికారి ఈపు విజయ్ కుమార్ బుధవారం ఉద్యోగ విరమణ చేయ నున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా ప్రభుత్వ విద్యారంగానికి విశిష్ట సేవలందించిన ఆయన కళాకారుడిగా 50 ఏళ్ల పాటు ఉత్తమ సేవలందించారు. 1983వ సంవత్సరంలో సారిపల్లి ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితం ప్రారంభించిన ఆయన అనంతరం స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొంది, జొన్నవలస, పెదబం టుపల్లి, జరజాపుపేట పాఠశాలల్లో పనిచేశారు. గత నాలుగేళ్లుగా నెల్లిమర్ల ఎంఈవోగా విధులు నిర్వర్తిస్తున్న విజయ్ కుమార్ ను ఘనంగా సత్కరించడానికి మండలానికి చెందిన ఉపాధ్యా యులు ఏర్పాట్లు చేస్తున్నారు. జరజాపుపేటలోని ఓ ప్రయివేటు కళ్యాణ మండపంలో సత్కార కార్యక్రమం నిర్వహించనున్నారు.




## బొబ్బిలి మున్సిపాలిటీ టీడీపీ కైవసం





- వైసీపీకి షాక్ ఇచ్చిన 10 మంది కౌన్సిలర్ లు
- తెలుగు దేశం పార్టీ కి అనుకూలంగా 10 మంది వైసిపి కౌన్సిలర్ లు మద్దతు
- అవిశ్వాసానికి అనుకూలంగా 21 మంది కౌన్సిలర్ లు మద్దతు

**బొబ్బిలి, ఏప్రిల్ 29: మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపాలిటీ ఎట్టకేలకు తెలుగు దేశం పార్టీ కైవసం చేసుకుంది. బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణారావు పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం 21 ఓట్లతో నెగ్గడం జరిగింది. ఈ మేరకు అవిశ్వాసం తీర్మానం ఓటింగ్ ను ఎన్నికల అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారి రామ్మోహనరావు మున్సిపల్ సమా వేశం హాలులో మంగళవారం ఉదయం 11 గంటలకు చేపట్టడం జరిగింది. ముందుగా బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తమ తెలుగు దేశం పార్టీ కౌన్సిలర్ లు తో పాటు మద్దతు ఇచ్చిన 10 మంది వైసిపి కౌన్సిలర్ తో తీసుకొని మున్సిపల్ సమా వేశం హాలులో హాజరయ్యారు. అనంతరం ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ తో పాటు వైస్ చైర్మన్‌లు కౌన్సిలర్‌లు హాజరయ్యారు. మున్సిపాలిటీ లో 31 మంది కౌన్సిలర్‌లు ఉండగా ఒకరు రాజీనామా చేశారు. దీంతో 30 మంది కౌన్సిలర్‌లు హాజరయ్యారు. దీంతో ఎమ్మెల్యే బేబినాయన ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఓటింగ్ లో పాల్గొన్నారు. దీంతో చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి 21 మంది కౌన్సిలర్‌లు చేతులు ఎత్తడం జరిగింది. అనంతరం ఎన్నికల అధికారి రామ్మోహనరావు అవిశ్వాసం తీర్మానం నాకు 21 మంది మద్దతు తెలిపారని ప్రకటించారు. దీంతో ప్రస్తుత చైర్మన్ వెంకట మురళి కృష్ణ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ప్రకటించారు. ఈ ఎన్నికల లో తహసీల్దార్ ఎం. శ్రీను, మున్సిపల్ కమిషనర్ ఎల్, రామలక్ష్మి లు పాల్గొన్నారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించిన వైసీపీ, టీడీపీ కౌన్సిలర్లు

**నెల్లిమర్ల, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:** చైర్ పర్సన్ బంగారు సరోజినిని టార్గెట్ చేస్తూ వైఎస్సార్సీపీ, టీడీపీ కౌన్సిలర్లు కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించారు. సమావేశానికి కేవలం జనసేన పార్టీకి చెందిన 14వ వార్డు కౌన్సిలర్ జానా సంధ్యారాణి, బీజేపీకి చెందిన 7వ వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ మాత్రమే హాజరయ్యారు. చైర్ పర్సన్ సరోజిని కూడా హాజరుకాకపోవడం గమనార్హం. దీంతో చేసేదేమీ లేక సమావేశం వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ తారక్ నాథ్ ప్రకటించారు. ఇవీ మంగళవారం నిర్వహించిన నెల్లిమర్ల నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో చోటుచేసుకున్న నాటకీయ పరిణామాలు. ఈ సమావేశాన్ని తొమ్మిది మంది వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు, ఏడుగురు టీడీపీ కౌన్సిలర్లు బహిష్కరించారు. అలాగే జనసేన పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లులో ఒకరు హాజరు కాలేదు. కేవలం జనసేన పార్టీ కౌన్సిలర్ జానా సంధ్యారాణి, బీజేపీకి చెందిన కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ మాత్రమే సమావేశానికి విచ్చేశారు. ఇదిలా ఉంటే సమావేశానికి అధ్యక్షత వహించాల్సిన చైర్ పర్సన్ బంగారు సరోజిని కూడా హాజరుకాకపోవడం గమనార్హం. తమ బంధువుల్లో ఒకరు చనిపోవడంతో ఆమె హాజరు కాలేదని కమిషనర్ సమావేశంలో తెలిపారు. అయితే వైసీపీ, టీడీపీ సభ్యులు బాయ్ కాట్ చేస్తారని తెలియడంతో ఆమె హాజరు కాలేదని గుసగుసలాడుకోవడం కనిపించింది. దీంతో 11 నుంచి 12.30 గంటల వరకు సభ్యులు రాక కోసం కమిషనర్ తారక్ నాథ్ వేచిచూశారు. అయినా ఎవరూ రాకపోవడంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.



ఇదిలా ఉంటే కేవలం చైర్ పర్సన్ మీద అక్కసుతోనే టీడీపీ, వైసీపీ సభ్యులు సమావేశాన్ని బహిష్కరించినట్లు చెబుతున్నారు. చనిపోయిన పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో నియామకాలు చేపట్టడం, బైరెడ్డి సూర్యనారాయణ కళ్యాణ మండపం అభివృద్ధి, పట్టణంలోని ప్రభుత్వ స్థలాల ఆక్రమణ తదితర విషయాల్లో కమిషనర్, చైర్ పర్సన్ తీరు నచ్చకపోవడంతోనే బహిష్కరించినట్లు తెలిపారు. కూటమి పార్టీ ప్రతినిధులమైన తమకు కూడా తెలియపర్చకుండా చాలా పనులు చేస్తున్నారని టీడీపీ కౌన్సిలర్లు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో జరిగే సమావేశాలకు కూడా దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు వారు చెబుతున్నారు.








అక్షయం.. అంటే క్షయం కానిది, తరగనిది, నశించనది అని అర్థం... ప్రతి ఏడాది వైశాఖ శుద్ధ తదియ రోజున అక్షయ తృతీయను జరుపుకోవడం సాంప్రదాయంగా వస్తుంది.. అక్షయ తృతీయ పర్వదినాన ఏదైనా కొనుగోలు చేస్తే అది అక్షయం అవుతుందని హిందువుల ప్రగాఢ నమ్మకం.. దీంతో మగువలు నచ్చే, మెచ్చే పసిడి కొనుగోలుకు అక్షయ తృతీయ రోజున ప్రాధాన్యత ఇస్తుంటారు. ఈ పర్వదినాన పసిడి కోనుగోలు చేస్తే , భవిష్యత్‌లో మరింత ఎక్కువ బంగారం కోనుగోలు చేయడం జరుగుతుందని మహిళలు నమ్ముతారు. అందుకే డబ్బులు దాచుకుని మరీ బంగారు వస్తువులు వారివారి ఆర్థిక స్థితినిబట్టి అక్షయ తృతీయ రోజున కొనుగోలు చేస్తుంటారు. దీంతో పసిడి దుఖానాలు అక్షయ తృతీయ రోజున కిటకిటలాడుతుంటాయి. కొంతమంది అక్షయ తృతీయకు ముందుగా స్వర్ణకారునికి అభరణాలకు అర్డర్ ఇచ్చి అక్షయ తృతీయ రోజున వారి ఇంటికి తీసుకువెళ్లడం కూడా చాలా కుటుంభాల్లో అనవాయితీగా వస్తుంది. స్వర్ణకారులకు కూడా అక్షయ తృ తీయకు చేతినిండా పని ఉంటుంది.

### ఈ అక్షయ తృతీయపై పసిడి ధరల ప్రభావం..?

గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు ఆకాశానికి అంటాయి. 24 క్యారెట్ల మేలిమి బంగారం గ్రాము ధర పదివేలుకు చేరింది. దీంతో సామాన్యలకు బంగారం అంటే భయపడే అంతలా ధరలు పెరిగాయి. వాస్తవానికి అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ పడిపోయినప్పుడు బంగారం ధర భారతదేశంలో సహాజంగా పెరుగుతుంది. కానీ అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని దేశాలపై ప్రతికార సుంకాల ప్రకటన స్టాక్ మార్కెట్లను కుదిపేసింది. మదుపర్లకు కొలుకోలేని దెబ్బతీసింది. ఒక్కసారిగా లక్ష కోట్ల రూపాయలు అవిరైపోయాయి.. స్టాక్‌మార్కెట్లు ఎన్నడూ చూడని నష్టాలు చవిచూసాయి. దీంతో మదుపరులు ఇకపై బంగారంపై ఇన్వెస్ట్ చేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో వారంతా పసిడి కోనుగోలుకు పరుగులు తీశారు. అలాగే పలు దేశాల్లో జరగుతున్న యుద్దాలు, యుద్ద కదిలికల నేపద్యంలో పసిడిపై ఇన్వెస్ట్‌మెంట్ ‌బెస్ట్‌గా ఆయా దేశస్తులు కూడా భావిస్తున్నారు. ఫలితంగా అంతర్జాతీయ స్థాయిలో బంగారానికి ఒక్కసారిగా గిరాకీ పెరిగింది. పసిడి సప్లయ్ కంటే డిమాండ్ అత్యధికంగా పెరగడంలో ధరలు అకాశానికి అంటాయి. అయితే ఈ ధరలు స్థిరత్వం కాదని, తాత్కలికమేనని ఆర్ధిక నిపుణులు చెపుతున్నారు. కానీ పసిడి ధరల ప్రభావం అక్షయతృతీయకు ఉంటుందన్న అభిప్రాయాల వ్యక్తమవుతున్నాయి.. ఇప్పటికే స్వర్ణకారులకు అక్షయ తృతీయకు గాను ఆర్డర్స్ ఏమీ లేవనని ఆ సంఘనేతలు ప్రకటించగా.., పసిడి దుఖానదారులు మాత్రం అక్షయ తృతీయ రోజున వ్యాపారం జరుగుతుందన్న ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

### అక్షయ తృతీయ ప్రాధాన్యత..

హిందూ పురాణాల్లో అక్షయ తృతీయకు ఎంతో ప్రాధాన్యత ఉంది. మహాభారతంతో పాటు మత్స్యపురాణంలో, నారధపురణంలో అక్షయ తృతీయ ప్రస్తావన ఉంది. ఆలనాడు పాండవులు వనవాస సమయంలో సూర్యుడు అక్షయ పాత్రను ద్రౌపతికి ఇస్తాడు. ఆ పాత్రలో ఒకసారి వంటచేస్తే ఎన్ని వేల మంది తిన్నా తరగదు. ఆ పాత్రను వైశాఖి శద్ద తృతీయ రోజున సూర్యుడు ఇచ్చినట్టుగా చెపుతారు. అందుకే అక్షయ పాత్రకు ఉన్న ప్రాదాన్యతను అక్షయ తృతీయకు ఉందని హిందువుల విశ్వాసం.. అందుకే ఆ పాత్రలా ఎల్లవేళలా నిండుగా ఉండాలని ఉద్దేశ్యంతో బంగారం, వెండి వంటి విలువైన వస్తువులను అక్షయ తృతీయ రోజున కొనుగోలు చేసి వారి ఇంటికి తీసుకువెళ్తారు. అయితే అక్షయ తృతీయ రోజున వస్తువులు కొనుగోలకు ప్రాధాన్యత కాదని, చేసే మంచి కార్యక్రమాలే ముఖ్యమని మత్స్య, నారథ పురాణాలు చెపుతున్నాయి. మత్స్య పురాణంలో ఈశ్వరుడు పార్వతీదేవికి అక్షయ తృతీయ వ్రతం గూర్చి చెప్పాడు. వైశాఖ శుద్ధ తదియ నాడు చేసే ఏ వ్రతమైనా, జపమైనా, హెూమమైనా, ధనమైనా, ధర్మమైనా, పాపమైనా ఏది చేసినా అక్షయం అవుతుందని చెపుతాడు.. ఇదే ప్రస్తావన నారధపురాణంలో కూడా ఉంటుంది. కాబట్టి బంగారం వస్తువులే కాదు.. మంచి కార్యక్రమాలు, దానాలు, పూజలు వంటివి చేయడం ద్వారా అవి అక్షయమై మంచి జరుగుతుంది.

**ఖస్పా సంతోష్‌కుమార్**
మేజర్ న్యూస్, విశాఖపట్నం

## పేదరిక నిర్మూలనలో మార్గదర్శిలను గుర్తించండి: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:** పేదరిక నిర్ములన లో బాగాంగ మార్గదర్శిలను గుర్తించలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. మంగళవా రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టత్మాకంగా తీసుకున్న పేదరిక నిర్మూలన “మార్గదర్శి-బంగారు కుటుంబం పి4 జీరో పోవర్టీ” కార్యక్రమం పై నియోజకవర్గ/ మండల ప్రత్యేక అధికారులు మరియు ఎంపీడీఓల మున్సిపాల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు పి 4 సర్వే ద్వారా గూర్తించిన అట్టడుగు వర్గంలో ఉన్న 20 శాతం కుటుంబాలను ఆదుకోవడం కోసం సమాజంలో సేవ దృక్పథం కలిగిన మార్గదర్శిలను గూర్తించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 64,475 బంగారు కుటుంబలను పి 4 సర్వే గూర్తించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కుటుంబాలకు ఉన్నత స్థాయిలో ఉన్న వివిధ వర్గాల నుంచి మార్గదర్శిలను ఎంచుకొని, ఈ మార్గదర్శిలను బంగారు కుటుంబంతో అనుసంధానం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. సేవ గుణం ఉన్న ఉన్నత స్థాయి వ్యక్తులు zeropoverty.ap.gov.in అనే వెబ్ సైట్ లో మార్గదర్శి గా పేరు నమోదు చేసుకోని తమకు నచ్చిన బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. కెరీర్లో ఏ సమయంలో ఏ నిర్ణయం తీసుకోవాలో తెలియక చాలామంది అవకాశాలు వినియోగించుకోలేక పోతున్నారని, మార్గదర్శులు వారందరికీ ప్రభుత్వ పథకాలు, విద్యా, వైద్య, చదువు కోసం మాటసాయం చెయ్యాలని వాళ్లకు నచ్చితే ఆర్థిక సాయం చేసి. వారి కెరీర్‌ను డిజైన్ చెయ్యాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, డి ఆర్ డి ఎ పి డి శచి దేవి, జిల్లా పంచాయతి అధికారి శిరీష రాణి, డి పి ఆర్ సి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నాగలక్ష్మి నియోజకవర్గ మరియు మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు,మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు .



## జేఏసీ సభను విజయవంతం చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలంలో గిరిజన హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ మే 7వ తేదీన చేపట్టే ర్యాలీ మరియు బహిరంగ సభకు ఆదివాసి మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు గిరిజన సంఘ నాయకులు, ఆదివాసి పెద్దలు, మహిళలు జేఏసీ మన్యం జిల్లా వారు చేపట్టే కార్యక్రమాన్నీ విజయంతో చేయాలని కోరారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో గిరిజనులకు తీవ్రం నష్టం వాటిల్లిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రద్దయిన జీవో నెంబర్ 3 స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి గిరిజన ప్రాంతంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను గిరిజనులు చేతే భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని అన్నారు. గిరిజనుల కోసం ఐ టి డి ఏ ద్వారా ప్రత్యేక డిఎస్సి ని ప్రకటించాలని, 1/70 భూ బదలాయింపు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ట్రైబల్అడ్వైజర్ కమిటీ నీ తక్షణమే ఏర్పాటు చేయాలని, ఐటీడీఏ పాలకవర్గ సమావేశం ఏర్పాటు చేసి గిరిజన అభివృద్ధికి సంబంధించి తీర్మానాలు చేయాలని కోరారు. అలాగే ఏజెన్సీలో నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు చేస్తున్న వారిపై సమగ్ర దర్యాప్తు జరిపి ఆ ధ్రువపత్రాలును రద్దు చేయాలన్నారు. ఈ మేరకు ఈ ర్యాలీ మరియు సభకు గిరిజనులు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరిక చంద్రశేఖర్,ఇంటికుప్పల రామకృష్ణ, లొవరాజ్,సీతారాం,భూషణ్, తిరుపతి రావు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి



**పార్వతీపురం, ఏప్రిల్29, మేజర్ న్యూస్ :** దీర్ఘకాళిక రోగులను పర్యవేక్షించాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావుఅన్నారు. మంగళవారం జగన్నాధపురం,చర్చి వీధిపట్టణ ఆరోగ్య కేంద్రాలు ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు అందజేస్తున్న తీరు,ఆరోగ్య పరీక్షల నిర్వహణ,సిబ్బంది హాజరు వివరాలపై పర్యవేక్షణ చేసి రికార్డులు తనిఖీ చేశారు. ల్యాబ్ లో పరికరాల పనితీరు తెలుసుకొని,నిర్ధారణ పరీక్షలు నివేదికల రికార్డులు పరిశీలించారు. ల్యాబ్ పరీక్షల నివేదికలు అందజేయడంలో జాప్యం ఉండకూడదన్నారు. మందులు,ఓఆర్ఎస్ లభ్యత పరిశీలించారు. అక్కడ చికిత్సకు వచ్చిన రోగుల ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. త్రాగునీటి లభ్యత పరిశీలించారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించి ప్రగతి నివేదికలు పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్సీడీ సర్వే పై ఆరా తీసి గుర్తించిన దీర్ఘకాలిక రోగుల నివేదికలు పరిశీలించి పురోగతి సాధించాలన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలన్నారు. దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షణ చేయాలన్నారుజ్వరాలు,టైఫాయిడ్,డయేరియా గుర్తిస్తే క్షేత్ర స్థాయి కార్యాచరణ చేపట్టాలన్నారు. పిఎంఎంవివై,పిఎంజెఎవై, అభా నమోదుపై సమీక్షించారు. ఆస్పత్రిలో సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య పరంగా ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా బి.రవిచంద్ర,డా వై.గణేష్,డా ఎం.చాంద్,డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి,సూపర్వైజర్లు పుష్ప,ఇందిర వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రంగులు మార్చనున్న బాలి కుటుంబం.. టీడీపీతో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభానికి సిద్ధం.!

**మెరకముడిదాం ఏప్రిల్ 29 మేజర్ న్యూస్:** మూడు దశాబ్దాలుగా ఒకే పార్టీలో ఉండి సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ బాలి బంగారి నాయుడు కుటుంబం నేడు వైయస్సార్ పార్టీని వీడి అధికార పార్టీ టిడిపితో కలయికకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. టిడిపి పార్టీలో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించడానికి బాలి కుటుంబం సంసిద్ధత వ్యక్తం చేస్తోంది. దీనికి ఇరు పార్టీల నాయకులు ముహూర్తం కూడా ఖరారు చేసుకున్నట్లు వినికిడి. ఇది ఇలా ఉండగా దాదాపు నలభై ఏళ్లు గా రాజకీయ ప్రస్థానం గల దివంగత మాజీ సర్పంచ్ రెడ్డి.సూరి కుటుంబంతో కలిసి పని చేయడానికి బాలి కుటుంబం ఎన్నో అగ్ని పరీక్షలు ఎదుర్కోవలసి వస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పుడు రెడ్డి. సూరి కుటుంబంలో మొన్న జరిగిన ఎంఎల్ఏ ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేసి మంచి ఓటింగు శాతం ను తెచ్చిన రెడ్డి.భాస్కర రావు, మాజీ సర్పంచ్ రెడ్డి.వెంకట నాయుడుతో పాటు రెడ్డి.గోవింద నాయుడు ఉన్నారు. ఈ రెండు కుటుంబాల మధ్య సుధీర్ఘ కాలంగా కొన్ని కుటుంబ సమస్యలున్నట్లు బోగట్టా! అయితే వాటిని పరిష్కరించే ప్రయత్నం ముందే జరిగిందా! కలయిక తరవాత ఆ దిశగా అడుగులు వేస్తారా! అన్న దాని పైనే "రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ముఖచిత్రం" ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇరు పార్టీల కార్యకర్తల్లో ఉన్న ఈ అను మానాన్ని ఆదిలోనే నివృత్తి చేసుకొంటే మంచిదని కార్యకర్తలు అభిప్రాయంగా ఉన్నట్లు సమాచారం. ఇంత వరకు బాగానే ఉన్నా, ఉప్పు, నిప్పులా ఉన్న పార్టీ కేడరు "మను సులు తాలూకా మన సులు" కలిసేనా! అన్న సందేహం ఇరు పార్టీలోనూ వ్యక్తం అవుతున్నట్లు సమాచారం. తమ, తమ అనుంగ కార్యకర్తల మనోభావాలను తెలుసుకొని అందుకు అనుగుణంగా వెళితేనే ఇరు కుటుంబాలుతో పాటు వారి పార్టీ కేడరు కు మంచి జరుగుతుందని, లేకుంటే మొదటికే మోసం వచ్చే అవకాశాలు లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా బుదరాయవలస రాజకీయమే ఒక పట్టాన ఎవ్వరికీ అర్థం కాదు. ఇక్కడ రాజకీయాల్లో తలపండిన సరిది. అప్పలనాయుడు కుటుంబం ఉంది. ఆయన రాజకీయాలును ఇండిపెండెంట్ అభ్యర్థిగా ప్రారంభించి పిచ్చుక గుర్తుపై పోటీ చేసి, ఆ పిచ్చుక పేరును సార్థకం చేసుకున్న అప్పలనాయుడు, ఆ తరువాత కుమారుడు రమేష్ ను రాజకీయ వారసుడిగా, కాంగ్రెస్ పార్టీలో సర్పంచ్ గా చేసారు, ప్రస్తుతం వైయస్సార్ పార్టీలో సరిది. రమేష్ క్రియశీలకంగా ఉండగా, ఆ రమేష్ వారసుడుగా ప్రస్తుత సర్పంచ్ సారిక. తమ్మినాయుడు కొనసాగుతున్నాడు. వీరిరువురూ ఒక వర్గంగా వైయస్సార్ పార్టేలోనే ఉన్నారు. బాలి కూడా ఇప్పటి వరకూ వారితో కలసి ముగ్గురు ఒకే వర్గం లో ఉండి ఇప్పుడు టీడీపి లో బాలి. బంగారి నాయుడు కలవడం తో మండల రాజకీయాలు హాట్ టాపిక్ గా మారాయి. కాగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడిగా సరిది. రామునాయుడు ఇదే గ్రామం నకు చెందిన వాడు. ఈ రాజకీయ సమీకరణలో భాగంగా రాము నాయుడు పయనం ఎటువైపు వెళుతుందో వేచి చూడాల్సిందే. రాజకీయ సమీకరణాలు అనుకున్నవి అనుకున్నట్లు జరిగితే బుదరాయవలసలో టిడిపి పార్టీ పై చేయి సాధించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

## అనుమతులు లేని కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి: రవి



**పార్వతీపురం, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా పలు కోచింగ్ సెంటర్లో విద్యార్థుల తల్లి దండ్రుల జోబీలను లూటీ చేస్తున్నారని ,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి బి.రవి కుమార్ ఆరోపించారు , మంగళవారం పార్వతీపురం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవికుమార్ మాట్లాడుతూ ,,ఎంసెట్, పాలీసెట్, సైనిక్ నవోదయ, ఇలా రకరకాల కోచింగ్ సెంటర్ల పేర్లు చెప్పి పూర్తిస్థాయి అనుమతులు లేకుండా విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు లేకుండా వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని సైనిక్ నవోదయ పేరు చెప్పి బినామీ అడ్మిషన్లు ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర్నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఈ వేసవికాలంలో సెలవులను ఉపయోగించుకొని 1వ తరగతి నుంచి పీజీ విద్యార్థుల వరకు ఫీజులు వసూలు చేయాలో అన్ని రకాలుగా ఫీజులు వసూలు కి పాల్పడుతున్నారని కనీసం ఆయా కోచింగ్ కి కావలసిన పూర్తిస్థాయి సిబ్బంది అనుభవజ్ఞులైన అధ్యాపకులు లేకుండానే నడుపుతున్నారన్నారు. కావలసిన టాయిలెట్స్ మరియు కొన్ని మౌలిక సదుపాయాలు లేవన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు వికాస్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి మున్సిపల్ రాజకీయాల్లో ఈ రోజు బ్లాక్ డే: శంభంగి

**బొబ్బిలి, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపల్ రాజకీయాల్లో నేడు జరిగిన అవిశ్వాసం బ్లాక్ డే అని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బొబ్బిలి రాజులు పై నిప్పులు చెరిగారు. బొబ్బిలి రాజులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని తెలిపారు. అప్రజాస్వామికం గా కౌన్సిలర్ లు ను ప్రలోభాలకు గురి చేశారని చెప్పారు. తమ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో 21 మంది కౌన్సిలర్ల ను గెలుచుకున్నామని చెప్పారు. అలాగే అవిశ్వాసం తీర్మానం నకు మద్దతు పలికిన 10 మంది కౌన్సిలర్ లకు విప్ జారీ చేయడం జరిగిందని,వారి సభ్యత్వం రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరతామని తెలిపారు. అంతే కాకుండా ఆయా కౌన్సిలర్‌ల ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని అధిష్టానం కు కోరామని శంభంగి తెలిపారు.

## తాత్కాలికంగా మార్చిన ఎమ్మార్సీ కార్యాలయం

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్:** మండల వనరుల శిక్షణ కేంద్రాన్ని (ఎంఆర్సి) గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవనంలోకి తాత్కాలికంగా మార్పు చేసినట్లు ఎంఈఓ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు, అధికారులు ఈ విషయాన్ని తెలియజేయు కోరుతున్నామని అన్నారు. కొన్ని అనివార్య కారణాల దృష్ట్యా ఎం ఆర్ సి ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుమ్మలక్ష్మీపురం కు తాత్కాలికంగా మార్చడం జరిగిందన్నారు. కనుక ఉపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించి ఆఫీసుకు సంబంధించిన పనుల నిమిత్తం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుమ్మలక్ష్మీపురం వచ్చి పనులు చేసుకోవలసిందిగా కోరుచున్నామన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తాం



**నెల్లిమర్ల, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:** ఏడో వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని నగర పంచాయతీ కమిషనర్ తారక్ నాథ్, ఏడో వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ హామీ ఇచ్చారు. కమిషనర్, కౌన్సిలర్ ఆ వార్డులో మంగళవారం పర్యటించారు. ఆయా వీధుల్లో తాగునీటి సరఫరాను పరిశీలించారు. మురుగునీటి కాలువలను పరిశీలించి, ఎన్ని రోజులకు పూడికలు తొలగిస్తున్నారో ఆరాతీశారు. వీధిలైట్ల నిర్వహణపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్, కౌన్సిలర్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.




# రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర






**పార్వతీపురం, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ :** ప్రజలకు వైద్యులు అంటే దేవుళ్ళని, అటువంటి వైద్యులు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి వైద్యం అందించాలని, అప్పుడే ఆ దైవత్వానికి అర్థం ఉందని, ప్రతి చిన్న అనారోగ్య విషయానికి బయట టెస్టులు చేయించుకోవాలని పంపించడం సరికాదని, రోగులపట్ల ముఖ్యంగా చిన్నారుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పార్వతీపురం ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా జిల్లా ప్రాంతీయ ఆసుపత్రులోని ప్రతి వార్డును సందర్శించి ఆయా వార్డుల్లో ఉన్న రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల వార్డును, డయాలసిస్ వార్డును సందర్శించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. అలాగే రోగుల వార్డుల్లో గల మరుగుదొడ్ల నిర్వహణ, రోగులకు పెడుతున్న పౌష్టిక ఆహారం, అక్కడున్న ల్యాబ్ ల నిర్వహణ సక్రమంగా చేయాలని సూచించారు. వైద్యులను పిలిపించి మీరంతా సమయపాలన పాటించి రోగులకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సంబంధిత వైద్యులతో మాట్లాడుతూ చిన్నపిల్లలకు ఏదైనా సమస్య ఉంటే ఏరియా ఆసుపత్రిలో పరీక్షించి చికిత్స చేయాలి కాని ప్రతి టెస్ట్ కు బయట ప్రైవేట్ క్లినిక్ లకు పంపించడం ఎంతవరకు సమంజసమని వైద్యులను ఆయన ప్రశ్నించారు. ఇది సరైన పద్ధతి కాదని, దీనికి సమాధానం మీరు ఏం చెబుతారని ఆయన వైద్యులను ప్రశ్నించారు. అలాగే అన్ని సౌకర్యాలు మన ఏరియా ఆసుపత్రిలో ఉన్నప్పటికీ వైద్య పరీక్షల కోసం ఎందుకు పంపిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు వైద్యులు సమాధానం చెప్పకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రోగుల బంధువులకు ఆయన ఆప్యాయంగా పలకరించి మీకు ఏమైనా ఆసుపత్రిలో సమస్యలు ఉన్నాయా అని అడగ్గా రోగుల బంధువులు సమాధానం అయోమయంగా చెప్పడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో రోగులకు ఎటువంటి సమస్యలు ఎదురైన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పడంతో రోగుల బంధువులు ఆనందం వ్యక్తం చేశారు. ఇకపై మన జిల్లా ప్రాంతీయ ఆసుపత్రిలో ఎటువంటి సమస్యలు పునావృతమైతే వైద్యులపై, సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన వైద్యులను, వైద్య సిబ్బందిని హెచ్చరించారు. ఎమ్మెల్యే తో పాటు పార్వతిపురం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ (జయబాబు), టిడిపి సీనియర్ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, గుంట్రెడ్డి రవికుమార్, డాక్టర్ గరిమెళ్ళ భాను ప్రసాద్, యందవ నిర్మల కుమారి, జొన్నాడ శ్రీదేవి, మంచిపల్లి సత్యనారాయణ, కౌన్సిల్ సభ్యులు బడే గౌరునాయుడు,సారిక గణేష్ మరియు ఏరియా హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# త్వరగా నూతన ఆసుపత్రి భవనాలు పూర్తి చేయాలి

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 29 (మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న భద్రగిరి 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం ను ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరితో కలిసి పార్వతీపురం మన్యం జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ నాగశివజ్యోతి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వానికి ప్రపోజల్స్ వచ్చాయని, దానికి సంబంధించి ఇక్కడ ఉన్న అవకాశాలను పరిశీలించడానికి వచ్చామని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న గిరిజనులు మెరుగైన వైద్య సేవలుకోసం దూర ప్రాంతాలలో ఉన్న ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుందని, ఈ తరుణంలో ఈ ప్రాంతంలో అన్ని సౌకర్యాలుతో



వంద పడకల ఆసుపత్రి ప్రపోజల్ ఏజెన్సీ ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు రమ్య, రాజన్ మరియు మాజీ ఏఎంసి చైర్మన్ కోలా రంజిత్ కుమార్, కురుపాం మండల కన్వీనర్ కొండయ్య, తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ని కలిసిన డిసి హెచ్ఎస్ నాగశివజ్యోతి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం టిడిపి క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిసిహెచ్ఎస్ నాగశివజ్యోతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆమె ఏజెన్సీలో ఉన్న ఆసుపత్రులను పరిశీలించడానికి వచ్చి స్థానిక ఎమ్మెల్యేతో చర్చించారు. ఏజెన్సీలో ఉన్న గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూపరిండెంట్ కు ఎమ్మెల్యే సూచించారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్

### ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్ :** పార్వతీపురం ప్రజలు విన్నవించే ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ను నిర్వహించడం జరుగు తుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో ప్రజలు ఎమ్మెల్యేకు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. అలాగే పార్వతీ పురం నియోజకవర్గంలో గల సీతానగరం, బలిజిపేట, పార్వతీ పురం మండలం, పట్టణానికి సంబంధించిన పలువురు ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, కాలువలు పలు సమస్యలపై వినతలు అందించారు. తక్షణ పరిష్కారానికి ఈ వినతులను పరిశీలించి సంబంధిత అధికారు లను ఎమ్మెల్యే సూచించారు. అలాగే పార్వతీపురం పట్నంలోని పలు సమస్యలపై అందిన వినతు లను పరిశీలించి వెంటనే ఆ సమ స్య వద్దకు వెళ్లి పరిశీలించి పరిష్క రించాలని సంబంధిత అధికారు లను ఆయన సూచించారు.

## పుష్పశ్రీవాణికి శుభాకాంక్షలు మాధవరావు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు తోపాటు, కురుపాం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణికి రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం కార్యదర్శిగా నియ మితులైన దాసరి మాధవరావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈమేరకు పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, మాజీ ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణికి చినమేరంగిలో మాధవ రావు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శిగా నియమించడం పట్ల మాధవరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధి ష్టానంకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఈసందర్భంగా పేర్కొన్నారు.అదే విధంగా ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావులకు కృత జ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబటి గౌరునాయుడు,బోను సుధాకరరావు, బంకురు అప్పల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరం సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 29, మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయంలో నిర్వహి స్తున్న వేస వి శిక్షణ శిబిరంలో భాగముగా మంగళ వారం విద్యార్థులకు క్విజ్ పోటీలు, పా టల పోటీలు, నిర్వహించారు. రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచా లకులు ఎ కృష్ణమోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరమును నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు.వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులతో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొ న్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు.ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు మధు సూదనరావు కోరారు.ఈకార్యక్రమం లో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత పండగకు శ్రీకారం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గ్రామ దేవత అమ్మవారి పండగకు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గ్రామంలోని మహిళలు పసుపు నీటితో కలశాలను తలపై మోసు కొని గ్రామ స్వాగత ద్వారం నుండి వ్యాపారమ్మ తల్లి గుడి వరకు ఊరేగింపుగా వచ్చారు. ఈ కార్యక్ర మంలో పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు. ఈ పసుపు నీటిని అమ్మవారిపై పోసి చల్లదనం చేశారు. అనంతరం ఊరు బయట ఉన్న నూకాలమ్మ తల్లికి కూడా చల్లదనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దేవత పండగ కమిటీ సభ్యులు, సర్పంచ్ గౌరీ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.


చందనోత్సవ శుభాకాంక్షలు
విశాఖ నగర ప్రజలకు
సింహాద్రి నాధుడు ఆశీస్సులు
ఎల్లవేళలా ఉండాలని కోరుతూ
చందనోత్సవ శుభాకాంక్షలు
విశాఖ నగర
శ్రేయోభిలాషులు


చందనోత్సవ శుభాకాంక్షలు
భక్తులకు
మా మిత్రులకు, శ్రేయోభిలాషులకు
చందనోత్సవ శుభాకాంక్షలు
YUPKAR CHARITABLE TRUST
SSLS creations
డా. కంచర్ల అచ్యుతరావు
ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత,
ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఛైర్మన్,
సకల కళాకారుల సంఘం అధ్యక్షులు,
ఏపీ టార్గెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు,
ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్ ఛైర్మన్,
ఎస్ఎస్ఎల్ఎస్ రియల్ ఎస్టేట్స్ &
కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ,
తెలుగుదేశం పార్టీ నాయకులు


సింహాచల
లక్ష్మీ నరసింహస్వామి
చందనోత్సవ
శుభాకాంక్షలు
భక్తులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
కాంగ్రెస్ పార్టీ నాయకులు,
కార్యకర్తలకు
చందనోత్సవ శుభాకాంక్షలు
LN HASINI VARMA
విశాఖపట్నం జిల్లా
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు


SS DENTAL HOSPITAL
Implant Centre
An ISO 9001:2000 Certified Hospital
Opp. KGH Clock Tower, Visakhapatnam
Ph: 0891-2732833, 97416495673
OUR HOSPITAL IS EMPANELLED TO
• Arogya Bhadratha
• Arogya Sahayatha
• ECHS • CGHS
• India Navy
• East Coast Railways
• NSTL
• APSRTC
• APEPDCL
• Nalco • IIPE
• EHS & WJHSP
DR. T.B.V.G. RAJU, MDS
Professor, Dept. of Conservative
Dentistry & Endodontics

### తాత్కాలికంగా మార్చిన

# ఎమ్మార్సీ కార్యాలయం.

గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 29 (మేజర్ న్యూస్). మండల వనరుల శిక్షణ కేంద్రాన్ని (ఎంఆర్సి) గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవనంలోకి తాత్కాలికంగా మార్పు చేసినట్లు ఎంఈఓ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు, అధికారులు ఈ విషయాన్ని తెలియజేయు కోరుతున్నామని అన్నారు. కొన్ని అనివార్య కారణాల దృష్ట్యా ఎం ఆర్ సి ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుమ్మలక్ష్మీపురం కు తాత్కాలికంగా మార్చడం జరిగిందన్నారు. కనుక ఉపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించి ఆఫీసుకు సంబంధించిన పనుల నిమిత్తం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుమ్మలక్ష్మీపురం వచ్చి పనులు చేసుకోవలసిందిగా కోరుచున్నామన్నారు.

### నేటి నుండి10వ తరగతి పరీక్ష

# తప్పిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

సీతంపేట ఏప్రిల్ 29 మేజర్ న్యూస్

ఇటీవల మార్చి 2025 లో 10వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత పొందని విద్యార్థులకు ఐటిడిఏ పరిధిలోని విద్యార్థులకు బాలిక ల పాఠశాల సీతంపేట మరియు బాలుర ఆశ్రమ పాఠశాల సీతంపేట లో తేదీ 30 .04 .2025 ఉదయం నుండి నిపుణులైన ఉపాధ్యాయులు చే ప్రత్యేక శిక్షణ ఇవ్వటానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ %ఎ%.యశ్వంత్ కుమార్ రెడ్డి ఐటిడిఏ సీతంపేట వారు నిర్ణయించారు .బాలురకు బాలుర ఆశ్రమ పాఠశాల సీతంపేటలో బాలికలకు బాలికల ఆశ్రమ పాఠశాల సీతంపేటలో శిక్షణఇచ్చుటకు అన్ని ఏర్పాట్లు చేయడమైనది .ఏర్పాట్లను డిడి గిరిజన సంక్షేమ శాఖ శ్రీ అన్నదొర, ఉప విద్యాశాఖ అధికారి కెఆర్పి కుమార్ ఏ ఎం ఓ కోటి బాబు జి సి డి ఓ రాములమ్మ స్థానిక పాఠశాలప్రధా నోపాధ్యాయులు చంద్ర రావు మరియు వసంతకుమారి ఉపాధ్యాయులు పరిశీలించారుఈ శిక్షణకు బాలికలు 49 మంది బాలురు 88 మంది హాజరవుతున్నారు

# పింఛన్ల పంపిణీ అక్రమాలకు పాల్పలడితే క్రిమినల్ కేసులు

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు ఏప్రిల్ 29: సామాజిక పింఛన్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడితేక్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఉపాధిహామీ, డి ఆర్ డి ఏ, ఐసిడి ఎస్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ మలేరియా అధికారులతో పలు అభివృద్ధి కార్యాక్రమాలపై , వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ పింఛన్ల పంపిణీలో మిగిలిన నిధులను తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పింఛన్ల పక్కాగా పంపిణీ చేయాలని చెప్పారు. స్త్రీ నిధి రుణాలు రికవరీ సక్రమంగా చేయాలని అన్నారు. ఉపాధి హామీ పనులకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగ మించాలని సూచించారు. మండలంలో నాలుగు వేల మందికి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆదేశించారు.మంజూరు చేసిన ఫారంపాండ్స్లో పనులు ప్రారంభించి నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని చెప్పారు. జాబ్ కార్డు కలిగిన వేతన దారులకు పసులు కల్పించాలన్నారు. ఎంపిడి ఓలు, సిడిపి ఓలు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని చెప్పారు. బలహీనంగా ఉన్న చిన్నారులకు తగిన పోషకాహారం అందించి ఎదుగుదలకు చర్యలు చేపట్టాలన్నారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. కిషోర్ బాలికా వికాస కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. బాలల హక్కులు, విద్యా కార్యాక్రమాలు, సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని చెప్పారు. అంగాన్వాడీ కేంద్రాలకు మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేసారు. సికిల్ సెల్ ఎనీమియ పరీక్షలు నిర్వహించాలన్నారు. దోమల మందులు పిచికారీ పనులు నిర్దిష్టమైన గడుపులోగా పూర్తి చేయాలన్నారు. దోమల మందు పిచికారీ పనులుకు పంచాయతీ అధికారులు సిబ్బంది సహకారం అందించకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా పరిషత్ సి ఇ ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ద్వమా పిడి డా. విద్యాసాగర్, డి ఆర్ డి ఏ పిడి వి.మురళి, ఐసిడి ఏస్ పిడి ఎన్. సూర్యలక్ష్మి, డి ఎల్ పి ఓ పిఎస్ కుమార్,22 మండలాల ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా రాకుండా చర్యలు తీసుకోవాలి

### ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



సీతంపేట ఏప్రిల్ 29మేజర్ న్యూస్ఐటీడీఏ పరిధిలోని గ్రామాల్లో మలేరియా సోకకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మలేరియా నివారించుటకు అన్ని శాఖల అధికారులు తీసుకోవలసిన చర్యలపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఐటిడిఏ పరిధిలోని ఏజెన్సీ గ్రామాల్లో మలేరియా ఎక్కువగా ఉంటుందని, దానిని నివారించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. మలేరియా వ్యాధి వ్యాప్తిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యంపై పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో తరచుగా వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులకు సూచించారు. మలేరియా పరీక్షలకు సంబంధించిన కిట్లను ఏ ఎన్ ఎం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మలేరియా పాజిటివ్ వచ్చినవారికి వెంటనే చికిత్స ప్రారంభించాలని వైద్య అధికారులకు సూచించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తిని ఏరియా హాస్పిటల్ కి గానీ సీహెచ్ సీకి గాని వెంటనే రిఫర్ చేయకుండా పీహెచ్ సీ స్థాయిలో చికిత్స జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు.పీహెచ్ సీల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. పూర్తి కొరత ఉన్న పీహెచ్ సీలకు ఐటీడీఏ ద్వారా సరఫరా చేస్తామని పీవో అన్నారు. అన్ని గ్రామాల్లో మలాతీయన్ స్ప్రేయింగ్ చేయించాలని మలేరియా సిబ్బందికి సూచించారు. స్ప్రేయింగ్ ను మలేరియా సూపర్వైజర్లు పర్యవేక్షించాలని అన్నారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తితోపాటు ఇరువైపులా 10 కుటుంబాలకు చెందిన వ్యక్తులకు మలేరియా టెస్టులు చేయాలని అన్నారు. పరిసరాలలో ఎక్కడా కూడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. మైనింగ్ జరిగే అటవీ ప్రాంతాల్లో కొండను తవ్వేటప్పుడు ఏర్పడిన లోతుల్లో నీరు నిల్వ ఉండడం వల్ల మలేరియా వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయని, వాటిని ఈ డిప్యూటీ డిఎంహెచ్ వో కె.విజయ పార్వతి, డిఎంవో, 4 మండలాల ఎంపీడీవో కృష్ణ తదితరులు ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు, సిడిపిఓరంగలక్షి మలేరియా సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# చందనోత్సవానికి ట్రాఫిక్ ఆంక్షలు

### భక్తులు, వాహనదారులకు వేర్వేరు చోట్ల పార్కింగ్ స్థలాలు

### వీఐపీలకు తప్పితే కొండపైకి మరే వాహనాల్నీ అనుమతించరు


సింహాచలం, ఈ నెల 30న సింహగిరిపై నిర్వహించనున్న చందనోత్సవానికి సంబంధించి విశాఖ సిటీ పోలీసులు పలు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ బగ్చీ ఓ ప్రకటన విడుదల చేశారు. వాహనాలపై వచ్చే భక్తులకు పలు సూచనలు చేశారు. శొంఠ్యాం వైపు నుంచి రూ.300టిక్కెట్ కలిగిన వారు, ఉచిత దర్శనానికి వచ్చే వాహనదారులంతా అడవి వరం జంక్షన్లో వెంకటాద్రినగర్ పార్కింగ్ స్థలంలో ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలు నిలిపేయాలి. నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకుని, అడవివరం జంక్షన్ వద్ద దేవస్థానవారు ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల్లో కొండపైకి చేరాలి. శొంఠ్యాం వైపు నుంచి వచ్చే భారీ వాహనాలకు అడివివరం వైపు ప్రవేశం లేదు. అందువల్ల ఆయా వాహనాలు సత్తరువు, ఆనందపురం మీదుగా వెళ్లాల్సిందే. రూ.1500, రూ.1000 టిక్కెట్ కలిగిన వారంతా రెండు ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన పార్కింగ్ వద్ద వాహనాలు నిలపాలి. హనుమంతవాక వైపు నుంచి వచ్చే వాహనదారులంతా కృష్ణాపురం న్యూ గోశాల వద్ద తమ వాహనాల్ని పార్క్ చేసుకొని, అక్కడుండే ఏసీ బస్సుల ద్వారా కొండపైకి చేరుకోవాలిసబ్బవరం, పెందుర్తి, వేపగుంట, గోపాలపట్నం వైపు నుంచి రూ.1500, రూ.1000 టికెట్లు కలిగిన వాహనదారులంతా శ్రీనివాస నగర్లోని దేవస్థానం ఫంక్షన్ హాల్ వెనుక ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో వాహనాల్ని పార్కింగ్ చేసుకోవాలి. అక్కడి నుంచి దేవస్థానం ఏర్పాటు చేసిన ఏసీ బస్సుల్లో సింహగిరికి చేరుకోవాలి.హనుమంతవాక వైపు నుంచి రూ.300టిక్కెట్తో పాటు ఉచిత దర్శనానికి వెళ్ళే వాహనదారులంతా అక్కడి న్యూ టోల్గేట్ ఎదురుగా శాల గేటు ఎదురుగా ఉన్న అడవివరం జంక్షన్ వద్ద ఓపెన్ గ్రౌండ్ వద్ద కార్లను, బీసీ వెల్ఫేర్ స్కూల్ గ్రౌండ్లో ద్విచక్ర వాహనాల్ని పార్క్ చేసుకోవాలి. అక్కడి నుంచి న్యూ టోల్ గేట్ వద్ద దేవస్థానం ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా కొండపైకి వెళ్లాలి గోపాలపట్నం వైపు నుంచి వచ్చే రు.300టిక్కెట్తో పాటు ఉచిత దర్శనానికి వచ్చే వాహనదారులు, శ్రీనివాసా నగర్ రోడ్ నంబర్ 3, పంతులుగారి తోటలో ఏర్పాటు చేసిన స్థలం వద్ద కార్లను, ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న తోటలో ద్విచక్ర వాహనాల్ని పార్కింగ్ చేసుకుని, ఓల్డ్ గోశాల వద్ద ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల్లో కొండపైకి చేరుకోవాలి.సబ్బవరం, పెందుర్తి, వేపగుంట వైపు నుంచి వచ్చే రూ.300టిక్కెట్, ఉచిత దర్శనానికి వచ్చే వాహనదారులు సాయినగర్లో ఏర్పాటు చేసిన 1 నుంచి 5 పార్కింగ్ స్థలాల్లో కార్లను నిలిపివేయాలి. ఓల్డ్ గోశాల వద్ద కేటాయించిన ఉచిత బస్సుల్లో కొండపైకి చేరుకోవాలి. సింహపురి కాలనీ బస్టాప్ వెనుక వైపు ఉన్న మామిడి తోటలో ద్విచక్ర వాహనాల్ని నిలిపి సింహపురి కాలనీ బస్టాప్ వద్ద కేటాయించిన ఉచిత బస్సుల్లో కొండపైకి వెళ్లాల్సి ఉంటుంది. గోపాలపట్నం నుంచి వచ్చే ఆటోలకు సింహాచలం వైపు వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు. వారంతా శ్రీనివాసనగర్ రోడ్డు నంబర్-3 వద్ద ఉన్న కటాఫ్ పాయింట్ వద్ద భక్తుల్ని దింపేసి, ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఏర్పాటు చేసిన స్థలంలో పార్కింగ్ చేసుకోవాలి. అక్కడ నుంచి భక్తులు దేవస్థానం ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల్లో కొండపైకి వెళ్లాలిసబ్బవరం, పెందుర్తి, వేపగుంట వైపు నుంచి వచ్చే ఆటోలు సింహపురి కాలనీ బస్టాప్ వెనుక వైపున్న మామిడి తోటలో ఏర్పాటు చేసినపార్కింగ్ స్థలంలో వాహనాల్ని నిలిపేయాలి. ఆ తర్వాత సింహపురి కాలనీ బస్టాప్ వద్ద కేటాయించిన ఉచిత బస్సుల్లో కొండపైకి వెళ్లొచ్చుఅడవివరం జంక్షన్ వద్ద విశాలమైన రోడ్లు, పార్కింగ్ ప్రదేశాలున్నందున భక్తులు, వాహనదారులు సాధ్యమైనంత వరకు ఆ జంక్షన్ వైపు రావాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారుహనుమంతవాక వైపు నుంచి అడవివరం మీదుగా పెందుర్తి, గోపాలపట్నం వైపు వెళ్లే భారీ వాహనాలతో పాటు సాధారణ వాహనదారులు అడవివరం వైపు నుంచి కాకుండా అనందపురం వైపునుంచి, లేదంటే మద్దిలపాలెం, ఎన్ఏడీ వైపు నుంచి వెళ్లాలని పోలీసులు కోరారు. భక్తుల వాహనాలు మాత్రమే హనుమంతువాక నుంచి అనుమతిస్తామన్నారుసబ్బవరం, పెందుర్తి, వేపగుంట వైపు నుంచి, గోపాలపట్నం వైపు నుంచి సింహాచలం మీదుగా హనుమంతవాక వెళ్లే వాహనదారులంతా ఎస్ఏడీ, తాటిచెట్లపాలెం, మద్దిలపాలెం మీదుగా ప్రయాణించాలని కోరారుఅనకాపల్లి, పాడేరు జిల్లా వాసులు సబ్బవరం, కొత్తవలస వైపు నుంచి వాహనాల్లో వచ్చే భక్తులు వేపుగుంట మీదుగా సింహపురి కాలనీ బస్సు పాయింట్ వద్దకు గానీ, ఓల్డ్ గోశాల బస్సు పాయింట్ వద్దకు గానీ రావాల్సి ఉంటుదిచందనోత్సవం సందర్భంగా విధులకు హాజరయ్యే పోలీసులతో పాటు ప్రభుత్వ విభాగాల సిబ్బంది తమ ద్విచక్ర వాహనాల్ని కొండ దిగువన ఉన్న సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్ గ్యారేజీ గ్రౌండ్ వద్ద కేటాయించిన ప్రత్యేక పార్కింగ్ స్థలంలో వాహనాల్ని నిలపాలి. అన్యూటీ ఉద్యోగుల కోసం కేటాయించిన మినీ బస్సుల్లో వారంతా కొండపైకి వెళ్లాలికొండపైకి ద్విచక్ర వాహనాలేవీ అనుమతించరు. ప్రభుత్వ శాఖల సిబ్బంది కూడా సింహాచలం తొలి పావంచా వద్ద ఉన్న ట్యాక్సీ స్టాండ్ వద్ద కార్లను నిలిపాలి. ఆస్యూటీ సిబ్బంది వారి కోసం ఏర్పాటైన బస్సుల్లో కొండపైకి చేరుకోవాలిభక్తుల కోసం దేవస్థానం వారు ఏర్పాటు చేసిన వామనాలు తప్పితే మరే వాహనాల్ని పైకి అనుమతించరు. కేవలం వీఐపీలకు మాత్రమే ఆ సౌకర్యం ఉంటుందని పోలీసులు తెలిపారసింహాచలం పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు చందనోత్సవం సందర్భంగా కొండ దిగువన ఓల్డ్ గోశాల నుంచి అడవివరం వరకు మధ్యలో నివసించే వారంతా బుధవారం నగరానికి వెళ్లాల్సి వస్తే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ప్రయాణించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే ఆధార్ కార్డు చూపించి వెళ్లాలని కోరారు. చందనోత్సవం విజయవంతానికి ప్రజలంతా సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు

## విజ్ఞానయాత్రకు వెళ్లిన పాల ఉత్పత్తిదారులు



దేవరాపల్లి, ఏప్రిల్ 29, (మేజర్ న్యూస్) : మండలంలోని ములకలాపల్లి గ్రామ పాల ఉత్పత్తిదారులను విశాఖ డైరీ ఆధ్వర్యంలో మంగళవారం విజ్ఞాన యాత్రకు తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖ డైరీ ట్రైనింగ్ సెంటర్, విశాఖ డైరీని సందర్శించడం జరుగుతుందని విజ్ఞాన యాత్ర నిర్వాహకులు తెలిపారు . ఈ కార్యక్రమానికి పాల ఉత్పత్తి దారులను ఉచితంగా విజ్ఞాన యాత్రకు తీసుకువెళ్లడం చాలా సంతోషంగా ఉందని పాల ఉత్పత్తిదారులు హర్షం వ్యక్తం చేశారు . ఈకార్యక్రమంలో పాల సొసైటీ అధ్యక్షులు సంజీవి, కార్యదర్శి టి. ప్రసాదరావు, పాల ఉత్పత్తిదారులు, డైరీ సూపర్వైజర్ కృష్ణ, డి ఇ డబ్ల్యు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ చైర్మన్ ను కలిసిన గట్రెడ్డి



దేవరాపల్లి, ఏప్రిల్ 29, (మేజర్ న్యూస్) : విశాఖ ఉమ్మడి జిల్లాల సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ గా ఎన్నికైన కొట్ని బాలాజీని జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గట్రెడ్డి కొండలరావు (జి కె ) మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువుతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనకాపల్లికి చెందిన బాలాజీని డీసీఎంఎస్ చైర్మన్ గా ప్రభుత్వం నియమించడం పట్ల కొండలరావు హర్షం వ్యక్తం చేశారు. కొట్ని బాలాజీ మరిన్ని పదవులు అధిరోహించాలని గట్రెడ్డి ఆకాంక్షించారు. ఆయన వెంట దేవరాపల్లి టిడిపి నాయకులు బంధం అప్పలరాజు, చామంతుల సన్యాసిరావు (బాలు) తదితరులు ఉన్నారు.

## కిశోరి వికాసంపై శిక్షణా కార్యక్రమం



దేవరాపల్లి, ఏప్రిల్ 29, ( మేజర్ న్యూస్ ) : మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామైక్య సంఘ సభ్యులకు, వివో ఏలకు కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్ పై మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో మండల స్థాయి శిక్షకులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగా హాజరైన కె. కోటపాడు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి మంగతాయారు మాట్లాడుతూ కౌమారదశ వారి ఆరోగ్యం, లింగ వివక్షత విద్య, సాధికారత పోషణ రక్షణ, శానిటేషన్ గురించి తెలియజేశారు. అదేవిధంగా బాల్య వివాహాలు అంశాలపై 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు కిశోరీ బాలికలకు వేసవి సెలవులలో అవగాహన తరగతులు వారానికి రెండు రోజులు చొప్పున 36 సెషన్స్ ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు. ఈ సెషన్స్ నిర్వహించడానికి గ్రామైక్య సంఘ సభ్యులు గ్రామస్థాయిలో కమిటీ కన్వీనర్ గా, అంగన్వాడి కార్యకర్త, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం లో, వివో ఏలు, ఆశ వర్కర్లు మెంబర్ గా నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశంలో కె.కోటపాడు పిహెచ్సి వైద్యాధికారి బిహారిక, ఏపిఎం ఎస్ ప్రభాకర్, దేవరాపల్లి సూపర్వైజర్ లు ఎం రాములమ్మ, ఎన్ కళ్యాణి, జి. ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా మంచి లక్ష్యాన్ని సాధించాలి

### - ముగిసిన ఉచిత పాలిటెక్నికల్ శిక్షణ



దేవరాపల్లి, ఏప్రిల్ 29, ( మేజర్ న్యూస్ ) : విద్యార్థులంతా ఇష్టపడి చదివితే మంచి లక్ష్యాన్ని సాధించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ అన్నారు. దేవరాపల్లి ఉషోదయ స్కూల్లో జిల్లా ఉపాధ్యక్షుడు కొరుప్రోలు శ్రీను, గంగ వంశం సంతోష్ ఆధ్వర్యంలో ఈ నెల నాలుగో తేదీన ప్రారంభమైన ఉచిత పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ కోచింగ్ మంగళవారంతో ముగిసింది. ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన మోటివేషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ సంస్థ ఆధ్వర్యంలో గత 2018 నుంచి నేటి వరకు ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో ఉచిత కోచింగ్ సెంటర్ నడపడం ఎంత సంతోషాన్ని కలిగించిందన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ లక్ష్యం చేరుకునే దిశగా ప్రయాణించాలని, ఆ లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ మంచి ర్యాంకులు తెచ్చుకుని తల్లిదండ్రులకు స్కూలుకు మంచి పేరు తేవాలన్నారు. ఈ సందర్భంగా కోచింగ్ ఇచ్చిన ఉషోదయ స్కూల్ యాజమాన్యం పెద్దాడ వెంకటరమణ, వేచలపు అప్పలనాయుడు మాస్టార్లు ను ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక తరపున విద్యార్థుల సమక్షంలో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పు అజయ్, గుల్లిపల్లి రవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటానికి 211రోజులు




అక్కయ్యపాలెం ఏప్రిల్ 29 మేజర్ న్యూస్

పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ అపాలని 211వ రోజు నిరసన దీక్షలో పోర్టు యూనియన్ నాయకులు (సిఐటియు) కె.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి. పద్మ, వై. సత్యవతి మాట్లాడుతూ ఈ పోరాటానికి సంఘీభావం తెలపడం జరిగింది.హాస్పిటల్ ప్రైవేటీకరణ పై రాష్ట్ర లో ఉన్న టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం కూడా స్పందించాలి. 210 రోజులు అవుతున్నా హాస్పిటల్ ప్రైవేటుపరం పై స్పందించాలని కోరుతున్నాం. హాస్పిటల్ టెండర్కు వచ్చిన వారిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ నిర్ణయం అనైతికమని, హాస్పిటల్ అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని, సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించడం అనర్థమని తెలిపారు. విశాఖపట్నం పోర్టు విశాఖ అభివృద్ధికి కీలకమని, ప్రతీ ఏటా మున్సిపాలిటీకి సగటున 65 కోట్ల రూపాయలు పన్నులు కడుతున్న పోర్టును ప్రైవేట్ వారికి ఇచ్చి ధారాదాతత్వం చేయడం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తుందని అన్నారు. టెండర్ మే5 కి వాయిదా వేయడం కాదు పూర్తిగా టెండర్లు రద్దు చేయాలి. ఈ వాయిదాలు వేయడం కూడా కార్మిక వర్గ పోరాట ఫలితమే.పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని, ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ కొనసాగితే, కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు. పోర్టు యూనియన్ నాయకులు జక్కా సత్యనారాయణ, సీని యర్ నాయకులు స్వతంత్ర కుమార్,ఐద్వా నాయకులు బొట్టా. ఈశ్వరమ్మ, కె.అనురాధ,కె. పార్వతి, కె.జనార్ధనమ్మ, కె. సంతోషం, జి. మణి, లీలావతి, వి. లక్ష్మి, ఎస్. విజయలక్ష్మి, వి. ప్రభావతి, సిహెచ్ సుమిత్ర ఓ. విజయ,ఆర్. భవాని తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన - కె.కె రాజు



**అక్కయ్యపాలెం ఏప్రిల్ 29 మేజర్ న్యూస్**

రాష్ట్రంలోని అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని అనంతరం విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా వై.యస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించి ధన్యవాదములు తెలియజేసిన కె.కె రాజు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



అక్కయ్యపాలెం ఏప్రిల్ 29 మేజర్ న్యూస్

ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో బిజెపి ఎమ్మెల్యే ఫ్లోర్ లీడర్ పి విష్ణుకుమార్ రాజు చేతులమీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పలువురికి చెక్కులు అందజేయడం జరిగింది. సుమారు తొమ్మిది లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈరోజు ఇందులో భాగంగా నజీర్ ఉత్తర నియోజకవర్గం కన్వీనర్ సురేష్ బాబు కార్పొరేటర్ హనూక్ ఇందులో భాగంగా బిజెపి జనసేన టిడిపి వార్డు అధ్యక్షులు మండల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు..

## గ్రంధాలయంలో డ్రాయింగ్ పోటీలు.



డుంబ్రిగుడ,ఏప్రిల్29, మేజర్ న్యూస్:-

జిల్లా శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక జిల్లా శాఖ గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు ఏడుగురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాల అధికారిని ఎస్ సునీత మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన దేవాలయాలు లాంటివని విద్యార్థులు చిన్నతనం నుంచి గ్రంథాలయాలను అలవర్చుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కే సుబ్బారావు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## క్వాలిటీ వాల్ కొత్త ఐస్ క్రీమ్ బ్రాండ్




విశాఖపట్నం: ప్రముఖ లెగసీ బ్రాండ్ క్వాలిటీ వాల్ ది డైరీ ఫ్యాక్టరీని ప్రారంభించింది. ఈ సందర్భంగా హుల్ ఐస్ క్రీమ్ బిజినెస్ హెడ్ టోలోయ్ తన్రిడాగ్లీ మాట్లాడుతూ,"ఇది ఇంట్లో ఐస్ క్రీం అనుభవాన్ని పెంచడానికి నెమ్మదిగా కోరిన ఐస్ క్రీముల శ్రేణి అన్నారు. పాడి ఫ్యాక్టరీ అనేది నిజమైన పాడితో తయారు చేసిన ఐస్ క్రీమ్‌ల యొక్క అల్ట్రా క్రీమీ లైన్ అని, వనిల్లా, బటర్‌స్కోచ్, మామిడి, చాక్లెట్ అనే నాలుగు ప్రసిద్ధ వేరియంట్‌లలో లభిస్తుందన్నారు. సమీప దుకాణాలు, శీఘ్ర వాణిజ్య ప్లాట్‌ఫారమ్‌ల నుండి ఎప్పుడైనా ఆస్వాదించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. క్వాలిటీ వాల్‌తరతరాలుగా, హస్తకళా ఐస్ క్రీం యొక్క గ్యాస్ట్రోనమిక్ ఆనందాల పట్ల ప్రజలు ఆకర్షితులయ్యారని, శిల్పకళా నైపుణ్యం అసాధారణమైన రుచుల సింఫొనీతో, పాడి కర్మాగారం నెమ్మదిగా చర్నింగ్ యొక్క పాండిత్యాన్ని జరుపుకుంటుందన్నారు. తాజా పాలతో చిన్న బ్యాచ్‌లతో తయారు చేయబడిన 100 శాతం ఐస్ క్రీం యొక్క చలికాలంలో క్రీము రేఖలోకి, ఔత్సాహికులు ఇప్పుడు హౌస్ ఆఫ్ క్వాలిటీ వాల్ నుండి టైంలెస్ డెజర్ట్ యొక్క ఆనందం లో ఆనందించవచ్చు అన్నారు. ప్రియమైన క్లాసిక్ ఫ్లేవర్ ప్రొఫైల్‌లతో ప్రారంభించి, ఇంటికి సమీపంలో ఉన్న క్వాలిటీ వాల్ యొక్క రిఫ్రిజిరేటర్‌లో పాడి కర్మాగారం దేశవ్యాప్తంగా లభిస్తుందని చెప్పారు.

# చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### వివిధ విభాగాల అధికారుల సమక్షంలో డ్రై రన్



విశాఖపట్టణం, ఏప్రిల్ 29 : సింహాచలం శ్రీ వరహ లక్ష్మీనరసింహ స్వామివారి చందనోత్సవం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం ఉదయం పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, ఇతర డిప్యూటీ కలెక్టర్లు, సింహాచలం ఈవో, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ., ఇతర అధికారులతో కలిసి చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడ పరిస్థితులను గమనించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏర్పాట్లను సమీక్షించే నిమిత్తం డ్రై రన్ నిర్వహించిన అధికారులు అక్కడ పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించారు. చందనోత్సవం రోజున ఏయే శాఖల అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోవాలని అనే అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఏర్పరచుకున్నారు. కొన్ని అంశాలపై కలెక్టర్ ఆయా విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఏఏముందుగా కొండ దిగువున కొత్త ఘాట్ రోడ్డులో, న్యూ గోశాల రోడ్లో, పాత గోశాల రోడ్లలో ఏర్పాట్లను పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కొండ దిగువున, హెూల్డింగ్ పాయింట్లలో వేచి ఉండేందుకు అనువుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్కడ నుంచి కొండపైకి అధికారులతో పాటు చేరుకున్న కలెక్టర్ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను చూశారు. క్యూ లైన్లను, బారికేడ్లను, షామియానాలను, తాగునీరు, మజ్జిగ వితరణ కేంద్రాలను పరిశీలించారు. బస్ స్టాప్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు, దేవస్థానం అధికారులకు దిశానిర్దేశం చేశారు. టిక్కెట్లను జాగ్రత్తగా స్కాన్ చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రూ.300, రూన.1000, రూ.1500 క్యూ లైన్లలో వచ్చే భక్తులకు సూచనలు చేయాలని, ఎవరు ఎలా వెళ్లాలి అనే అంశాలపై తగినన్ని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అనువంశిక ధర్మకర్త దర్శనాలు, తితిదే దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై దేవాదాయ శాఖ అధికారులకు సూచనలు చేశారు. ఎండ వేడిమి నుంచి భక్తులు ఇబ్బంది పడకుండా ఎక్కడికక్కడ షామియానాలు ఏర్పాటు చేయాలని, షామియానాలు లేని చోట కింద కాళ్లు కాలకుండా వైట్ పెయింట్ వేయాలని సూచించారుఏఏదర్శనాల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా అనౌన్స్ చేయించాలని, విరివిగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. క్యూ లైన్లలో, హోల్టింగ్ ప్రాంతాల్లో తాగునీరు సమకూర్చాలని చెప్పారు. ఎక్కడికక్కడ వైద్య శిబిరాలు పెట్టాలని ఆదేశించారు. బయో టాయిలెట్లను తగినన్న ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ప్రధాన ద్వారం గూండా ఆలయంలోకి చేరుకున్న ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. రూ.1000, రూ.1500 టిక్కెట్ల భక్తులు ఆలయంలోకి చేరుకునే మార్గాలను పరిశీలించారు. నిజరూప దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. వేరుగా ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పోలీసు సిబ్బంది చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

## చందనోత్సవములో పారిశుధ్యం, తాగునీరు పై ప్రత్యేక దృష్టి సారించండి

### భక్తుల సౌకర్యార్థం 193 పాయింట్లలో తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, తాత్కాలిక టాయిలెట్లు, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు - నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



విశాఖపట్నం ఏప్రిల్ 29,మేజర్ న్యూస్: సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణ , తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాటు తదితర అవసరమగు ఏర్పాటును సక్రమంగా జరిగేటట్లు చూడాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆ యన ఏప్రిల్ 30 బుధవారం జరిగే సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీన రసింహస్వామి చందనోత్సవం సందర్భంగా జీవీఎంసీ అధికారులతో కలిసి సింహాచలం కొండపై జీవీఎంసీ చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ చందనోత్సవం సందర్భంగా లక్షలాదిమంది భక్తులు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శిం చుకుంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవీఎంసీ తాగునీరు, పారిశుద్ధ్యం మొదలైన ఏర్పాట్లు చేయడమైనదని తెలిపారు. 8వ జోన్ 98 వార్డు పరిధిలోని దేవస్థానం పరిసర ప్రాంతాలైన 9చోట్ల రాజగోపురం ,పి ఆర్ ఓ ఆఫీస్, అన్నదానం ,తొలి పావంచ మార్గం, అడివరం కూడలి వర కు పారిశుధ్య పనులు నిర్వహించుటకు 1350 మంది పారిశుద్ధ్య కార్మికులు ఏప్రిల్ 29వ తేదీ నుండి మే 1వ తేదీ వరకు మూడు రోజులలో ఆరు షిఫ్టుల ద్వారా సేవలు అందిస్తారని అలాగే అన్ని ప్రాంతాలలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయం వార్డు శానిటరీ కార్యదర్శులు, శానిటరీ సూపర్వైజర్లు దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు అందించే సిబ్బంది డ్రెస్ కోడ్ తో మంచి సేవలు అందించాలని, సిబ్బంది సక్రమంగా పని చేసేందుకు ముగ్గురు పర్యవేక్షకులను ఏర్పాటు చేయాలని అలాగే వారిపై ఒక కంట్రోలింగ్ ఆఫీసర్ను ఉన్న పర్యవేక్షకులకు అదనంగా ఏర్పాటు చేయాలని, ఈ పర్యవేక్షణకు ప్రత్యేకంగా అధికారులకు అదనపు వైర్లెస్ సెట్ లను సమకూర్చాలని, అలాగే సింహాచలం కొండపై తాగునీరు కొరకు ఇబ్బంది లేకుండా అదనంగా ఆరు నీటి ట్యాంకర్ల ను స్టాండ్ బై ఉండేటట్లు ఏర్పాటు చేయాలని ప్రధాన ఇంజనీర్ పి శివప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ లను మేయర్

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది పనితీరు మెరుగు పరుచుకోవాలి

### జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్‌బీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు, సిబ్బంది సమయ పాలన పాటించి పనితీరు మెరుగు పరుచుకోవాలని సంబంధిత అధికారులును జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ పురోగతి మరియు పనితీరు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే ప్రసవాలు, దీర్ఘకాలిక వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం, వంటి వ్యాధులకు శస్త్రచికిత్సలు జరిగేలా చూడాలని, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న,100% నాన్-కమ్యూనికేబుల్ డిసీజ్ (ఎన్ సి డి ) సర్వే చెయ్యాలని. వేసవి కాలం దృష్ట్యా ప్రజలు వడదెబ్బలు భారిన పడకుండా అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అందుకు తగు ఏర్పాట్లు చేసి ప్రాథమిక చికిత్స నిమిత్తం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మహిళలకు కెన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసి కెన్సర్ బారిన పడిన వారిని గుర్తించి వారికి సరియైన చికిత్స అందిచాలని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలను ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగేలా చూడాలని, మలేరియా, డెంగ్యూ కేసులు లేకుండ ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శాంతి ప్రభ, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వీర జ్యోతి డి పి ఎమ్ ఓ డాక్టర్ ప్రశాంతి, మెడికల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డి పట్టా భూమిని స్వాధీనం చేసుకున్న రెవిన్యూ అధికారులు

### హెచ్చరిక బోర్డు ఏర్పాటు



పద్మనాభం,ఏప్రిల్ 29,మేజర్ న్యూస్:

పద్మనాభం మండలం బుడ్డివలస అగ్రహారం పరిధిలో సర్వే నెంబరు 26-2,26-5 లలో సుమారు నాలుగు ఎకరాలు ముప్పై సెంట్లు భూమిని తాసిల్దార్ కె ఆనందరావు ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ కే శ్యామల, వీఆర్వో స్వామి, రెవెన్యూ సిబ్బంది స్వాధీనపరచుకోవడం జరిగినది. అనంతరం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సర్వే నెంబర్లలో 1992 లో ముద్రగడ చంద్రమ్మ, అప్పలనారాయణ అనే వ్యక్తులకు డిపట్టా భూమిని కేటాయించగా కొన్నాళ్లు సాగు చేసి వదిలి వేయడం జరిగింది. ఇదే అదునుగా భావించి రెడ్డిపల్లి రమేష్, రెడ్డిపల్లి శ్రీనివాసరావు, రెడ్డిపల్లి సూర్యనారాయణ అనే వ్యక్తులు ఆ భూమిని ఆక్రమించడం జరిగినది. విషయం తెలిసిన స్థానిక తాసిల్దార్ కె ఆనందరావు సదురు భూమి పై విచారణ జరపగా అది అక్రమార్కుల చేతిలో ఉందని తెలిసి, పి ఓ టి ల్యాండ్ ఆక్ట్ ప్రకారం తిరిగి డి పట్టా భూమిని స్వాధీనం చేసుకోవడం జరిగినది. తిరిగి స్వాధీనం చేసుకున్న ఈ డి పట్టా భూమిని ప్రభుత్వ అవసరాలకు వినియోగించడం జరుగుతుందని తెలియజేశారు.

## మీ సమస్యలకు పరిష్కారం కొరకు వెంటనే 1100 నంబర్‌కు ఫోన్ చేయండి

అనకాపల్లి, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్: మీ ఫిర్యాదులు నమోదు చేయాలనుకుంటున్నా, లేదా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల స్థితిని తెలుసు కోవాలనుకుంటున్నాతక్షణమే 1100 నంబర్‌కు ఫోన్ చేయాలని జిల్లా కల క్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రజలు తమ సమస్యలను తెలియజేసుకొనుటకు, పెండింగ్ అర్జీల పరిస్థితి తెలుసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు వారి యొక్క సమస్యలను నమో దు చేయవచ్చునని అందుబాటులో ఉంటాయని, మీ సమస్యలకు పరి ష్కారం కావాలంటే వెంటనే 1100 నంబర్‌కు ఫోన్ చేయవచ్చునని, అర్జీ దారులు వారి యొక్క అర్జీ పరిష్కారం కాకున్నా అర్జీ సంబంధిత వివరములు తెలియకున్న 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.